మన ప్రజా అక్షరం న్యూస్

TEL TEL - 20684

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం...






DIGITAL DAILY NEWS PAPER | 23 ఆదివారం,మార్చి 2025 | సంపుటి : 02 | సంచిక : 32 | పేజీలు :08

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM , VIJAYAWADA, VISHAKAPATNAM, TIRUPATHI


# దక్షిణదిని దెబ్బతీసే కుట్ర



2లో

**చెన్నై,మార్చి22(ప్రజా అక్షరం):**

డీలిమిటేషన్.. ఇప్పుడు దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. ఎక్కడ విన్నా డీలిమిటేషన్ గురించే చర్చ నడుస్తోంది. ఈ నేపథ్యంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే.స్టాలిన్ సారథ్యంలో డీలిమిటేషన్‌పై చెన్నైలోని ఐటీసీ ఛోళా హోటల్‌లో దక్షిణాది రాష్ట్రాల సీఎంలు, విపక్షనేతలు సమావేశం అయ్యారు. దీంతో రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు వాటిల్లే నష్టంపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డీ డీలిమిటేషన్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రం ప్రతిపాదించిన డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. జనాభాప్రాతిపదికన ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని అన్నారు. దక్షిణాది ప్రాతినిధ్యం తగ్గించే ప్రయత్నాలను అడ్డుకోవాల్సి ఉందన్నారు. పన్నుల రూపంలో కేంద్రానికి రాష్ట్రాలు భారీగా చెల్లిస్తున్నా.. తక్కువ మొత్తంలోనే తిరిగి పొందుతున్నామని పేర్కొన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగనుందన్న విషయమై చర్చించేందుకు డీఎంకే ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి రేవంత్‌రెడ్డి హాజరై మాట్లాడారు. తెలంగాణలో వేగవంతమైన ఆర్థిక అభివృద్ధిని సాధించాం. జీఎస్‌డీపీ, తలసరి ఆదాయంలోనూ వృద్ధి సాధించాం. తెలంగాణలో సుపరిపాలనతోపాటు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. పన్నుల రూపంలో కేంద్రానికి భారీగా చెల్లిస్తున్నా.. తక్కువ మొత్తంలో తిరిగి పొందుతున్నాం. రూపాయి చెల్లిస్తే.. తమిళనాడుకు 26 పైసలు తిరిగొస్తున్నాయి.

ఆమోదయోగ్యం కాని డీలిమిటేషన్ వద్దు

సీట్ల పెంపు లేకుండా డీలిమిటేషన్ చేయాలి

ఆర్థికంగానూ దక్షిణాదికి కేంద్రం మొండిచేయి

చెన్నై సమావేశంలో సీఎం రేవంత్ విమర్శలు





# రాష్ట్రవ్యాప్తంగా దావత్ ఏ ఇఫ్తార్

- నిధులకు కొరత లేదన్న డిప్యూటీ సీఎం
- రంజాన్‌కు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశం

**హైదరాబాద్,మార్చి22(ప్రజా అక్షరం:**

దావత్ ఏ ఇఫ్తార్ ను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. శనివారం అసెంబ్లీ సమావేశ మందిరంలో ఇఫ్తార్ విందు, రంజాన్ పండుగ ఏర్పాట్లను ఆయన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో కలిసి సమీక్షించారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా నిర్వహించే ఈ కార్యక్రమాలకు ఎలాంటి నిధుల కొరత లేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆహారంలో నాణ్యత, ప్రోటోకాల్, సౌకర్యాల కల్పనలో అధికారులు ఎలాంటి రాజీ పడాల్సిన అవసరం లేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఏర్పాట్లలో అధికారులు ఏమాత్రం అశ్రద్ధ వహించరాదని, చిన్న పొరపాటుకు అవకాశం లేకుండా చూడాలని డిప్యూటీ- సీఎం తెలిపారు. లా అండ్ ఆర్డర్, ఎలక్ట్రిసిటీ-, మంచినీరు వాటి అంశాలు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని కోరారు. ఏర్పాట్లలో ఎలాంటి అనుమానాలు, ఇబ్బందులు ఎదురైనా అధికారులు మొహమాట పడకుండా జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ లేదా తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ఏర్పాట్లకి సంబంధించి రోజువారి సమీక్షను ప్రభుత్వ సలహాదారు, ఏర్పాట్ల కమిటీ- వైస్ చైర్మన్ షబ్బీర్ అలీ రోజువారి సమీక్ష చేస్తారని తెలిపారు.సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులకు ఏలాంటి అసౌకర్యం లేకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, దావత్ ఏ ఇఫ్తార్ కు కూడా ఘనంగా ఏర్పాట్లు- చేస్తామని తెలిపారు. ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి షబ్బీర్ అలీ మాట్లాడుతూ మా ప్రభుత్వం దావత్ ఏ ఇఫ్తార్ ను ఘనంగా నిర్వహిస్తుందని అన్నారు. సమావేశంలో అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# హక్కుల కోసం బహుజనులు ఉద్యమించాలి



- కొమురవెల్లి మల్లికార్జునస్వామి దర్శించుకున్న ఎమ్మెల్సీ కవిత

2

# తెలంగాణలో మళ్లీ అధికారం బీఆర్ఎస్‌దే



ఒంటరిగానే పోటీ చేసి గెలుస్తాం

- ఏపిలో కూటమి వల్లనే బాబు విజయం
- కోరుకంటి చందర్ బృందంతో కెసిఆర్



**గజ్వేల్,మార్చి22(ప్రజా అక్షరం:**

రాబోయే రోజుల్లో అధికారం మళ్లీ బీఆర్ఎస్‌దే అని పార్టీ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తేల్చిచెప్పారు. రాష్ట్రంలో సింగిల్‌గానే మళ్లీ అధికారంలోకి వస్తామని కేసీఆర్ స్పష్టం చేశారు . 'గోదావరి కన్నీటి గోస' పేరుతో గోదావరి నది నుంచి కొండపోచమ్మ సాగర్ వరకు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాదయాత్ర నిర్వహించి.. శనివారం మధ్యాహ్నం ఎర్రవెల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రానికి చేరుకున్నారు. వ్యవసాయ క్షేత్రంలో కోరుకంటి చందర్ పాదయాత్ర బృందంతో కేసీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. బెల్లం ఉన్న దగ్గరకే ఈగలు వస్తాయి. తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారు. పదేళ్లు తెలంగాణలో ఎలాంటి ఇబ్బందులు లేవు. తెలంగాణ ఇప్పుడు సమస్యల వలయంలో చిక్కుకుంది. తెలంగాణ కోసం ఎప్పటి-కై-నా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే. తెలంగాణ హక్కుల కోసం పోరాడాలి. అందరూ ఒక్కో కేసీఆర్‌లా తయారు కావాలి అని కేసీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నోటికొచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. కానీ ఒక్క హామీ కూడా నెరవేర్చడం లేదు. మేనిఫెస్టోలో పెట్టనున్న రైతుబంధు, కల్యాణ లక్ష్మి ఇచ్చిన ఘనత బీఆర్ఎస్‌దే. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి అని కేసీఆర్ సూచించారు. ఏపీలో కూటమి లేకుంటే చంద్రబాబు గెలిచేవాడు కాదు. బలవంతంగా మనల్ని ఆంధ్రాలో కలిపారు. ఈ నేలపై ఎవరు శాశ్వతం కాదు. ఆనాడు మోడీ నా మెడపై కత్తి పెట్టినా.. తెలంగాణ కోసం నేను ఎక్కడ వెనకడుగు వేయలేదు. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే. రామగుండం లో గెలిచిన ఎమ్మెల్యే ఓ సన్నాసి. తెలంగాణని ఆనాడు ఇందిరాగాంధీ మోసం చేసింది అని కేసీఆర్ ధ్వజమెత్తారు.తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారని వ్యాఖ్యానించారు. పదేళ్ల పాలనలో ఎలాంటి ఇబ్బందులు లేవని.. ఇప్పుడు రాష్ట్రం సమస్యల వలయంలో చిక్కుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది భారాస మాత్రమేనని పేర్కొన్నారు. అందరూ ఒక్కో కేసీఆర్‌ల తయారు కావాలన్నారు. కాంగ్రెస్ నోటికొచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని నేతలకు దిశానిర్దేశం చేశారు.

# మందబలంతో ప్రజాస్వామ్యాన్ని నడపలేరు

డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు నష్ట వాటిల్లే ప్రమాదం

కావాలనే కేంద్రం దక్షిణాది రాష్ట్రాలపై

తీవ్ర వివక్ష : మాజీ మంత్రి కేటీఆర్



2



## స్టాలింగ్ మీటింగ్‌లో పాల్గొన్న అందరికీ

# అవినీతి చరిత్ర

బీజేపీ అధ్యక్షుడి రేసులో నేను లేను : బండిసంజయ్

2లో

# జిల్లా ఆర్యవైశ్య మహిళా అధ్యక్షురాలిని సన్మానించిన రణం శ్రీనివాస్ గౌడ్.

**దౌల్తాబాద్ మార్చి 22(ప్రజా అక్షరం )**

జిల్లా ఆర్యవైశ్య మహిళ అధ్యక్షురాలు పబ్బ మాధవి అశోక్ లను శనివారం వారి స్వగృహంలో దుబ్బాక నియోజకవర్గ సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్ సన్మానించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ నిరుపేదల పెళ్లిలకు పుస్తె మట్టెలు దైవ కార్యక్రమాలు గ్రామంలోనైనా పరిసర ప్రాంతాల్లో ఎక్కడ జరిగిన హాజరై తోచినంత సహాయం చేస్తున్నారు. ఇలాంటి వారికి ఆ భగవంతుడు నిండు నూరేళ్లు చల్లగా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వంచ జనార్దన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సమీక్ష

**మల్కాజిగిరి బీ మార్చి 22 ప్రజా అక్షరం న్యూస్**

మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా కింది అంశాలపై చర్చించారు:సింగిల్ ఫేస్ విద్యుత్ కనెక్షన్లను త్రీ ఫేస్‌కు మార్చడం.అవసరమైన ప్రాంతాల్లో కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయడం. నీటి నిల్వాలు, మురుగునీటి పారుదల కోసం బాక్స్ డ్రైన్ల నిర్మాణం. వేసవి కాలంలో మంచినీటి సరఫరా నిలకడగా ఉండేలా అధికారులతో సమీక్ష నిర్వహించడం.కొత్త రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ అవసరాలను గుర్తించి ప్రతిపాదనలు రూపొందించడం.ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అధికారులతో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తిచేసేందుకు కృషి చేయాలని నాయకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు విజయశాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కి గౌడ్, సునీత రాము యాదవ్, సీనియర్ నాయకులు రావుల అంజయ్య, పరశురామ్ రెడ్డి,డొలి రమేష్, ఢిల్లీ పరమేశ్, వాసగోని శ్రీనివాస్ గౌడ్, లక్ష్మణ్ యాదవ్, సిద్ధిరాములు, చిన్న యాదవ్, వెంకటేష్ యాదవ్, బైరి అనిల్,శోభన్, సందీప్ యాదవ్ నవీన్యడబ్ శరణ్ గిరి , సతీష్, తదితరుల ఉన్నారు.



# డీసీపీ ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎంజేఎఫ్ అధ్యక్ష కార్యదర్శి లు ఎండీ ఇంతియాజ్ ఎండీ ఇస్తియాక్

**భువనగిరి,మార్చ్ 22**

యాదాద్రి భువనగిరి జిల్లా కు నూతనంగా విచ్చేసిన డీసీపీ ఆకాంక్ష్ యాదవ్ ను కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన యాదాద్రి భువనగిరి జిల్లా మైనారిటీ,జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ అహ్మద్,ప్రధాన కార్యదర్శి ఎండీ ఇస్తియాక్ అహ్మద్ ఈ సందర్బంగా డీసీపీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ లో జర్నలిస్ట్ లతో పాటు ప్రజల భాగస్వామ్యం తప్పనిసరిగా ఉండాలని కోరారు.




# రవాణా శాఖ అధికారుల తనిఖీలు పలు వాహనాలు సీజ్..

## జిల్లా రవాణా అధికారి జివి శ్రీనివాస్ గౌడ్...

**జనగామ,మార్చి 22(ప్రజా అక్షరం జిల్లా ప్రతినిధి):-**

శనివారం రోజున జనగామ జిల్లా పాలకుర్తి పట్టణంలో రవాణాశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. పలు వాహనాలను సీజ్ చేశారు. జిల్లా రవాణా అధికారి జీవి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... స్కూలు బస్సులు, మ్యాక్సీ క్యాబ్లు (తుఫాన్), గూడ్స్ క్యారేజ్ వాహనాలు సకాలంలో పన్నులు కట్టుకోవాలని సూచించారు. వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లకూడదని, స్కూల్ బస్సుల యాజమాన్యాలు బస్సులను విద్యార్థుల రవాణా కొరకు మాత్రమే వాడాలని, స్కూల్ బస్సులు విద్యార్థుల రవాణా కాకుండా వేరే కార్యక్రమాలకు వాడినట్లయితే వాహనాలను సీజ్ చేసి ప్రాసిక్యూట్ చేస్తామని హెచ్చరించారు.



మొదటి పేజీ తరువాయి

# దక్షిణాదిని దెబ్బతీసే కుట్ర

కర్ణాటకకు 16 పైసలు, తెలంగాణకు 42 పైసలు, కేరళకు 49 పైసలు మాత్రమే లభిస్తున్నాయి. కానీ, బిహార్ మాత్రం రూపాయికి రూ.6.06 పొందుతోంది. యూపీకి రూ.2.03, మధ్యప్రదేశ్‌కు రూ.1.73 మేర లభిస్తోందని రేవంత్‌రెడ్డి వివరించారు. ఆర్థికంగా,రాజకీయంగా రాణిస్తున్న రాష్ట్రాలకు రాజకీయ పరిమితులు విఘాతం సృష్టిస్తాయి. డీలిమిటేషన్.. రాష్ట్రాల మధ్య రాజకీయ అసమానత్వం తీసుకువస్తుంది. పారదర్శకంగా లేని ఈ విధానంపై భాజపాను కట్టడి చేయాల్సి ఉందని హెచ్చరించారు లోక్‌సభ సీట్లు పెంచవద్దు.. రాష్ట్రాల్లో అంతర్గత డీలిమిటేషన్ చేపట్టాలి. 1976లో లోక్‌సభ సీట్లు పెంచకుండానే డీలిమిటేషన్ చేపట్టారు. ప్రధాని మోదీ కూడా లోక్‌సభ సీట్లు పెంచకుండా దీనిని చేపట్టాలని రేవంత్ కోరారు. కేంద్రం ప్రతిపాదించిన డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దీనివల్ల కలిగే విపరిణామాలను చర్చించాల్సి ఉందన్నారు. న్యాయబద్ధం కానీ డీలిమిటేషన్ పై మనం బీజేపీని అడ్డుకోవాలి.. ఇది రాజకీయ అసమానతలకు దారి తీస్తుంది.. వాజ్ పేయి కూడా లోక్ సభ సీట్లు- పెంచకుండానే డీలిమిటేషన్ చేశారు.. నరేంద్ర మోడీ కూడా అదే పని చేయాలి.. లోక్ సభ సీట్లు పెంచకూడదు.. జనాభా ప్రతిపదికన నియోజకవర్గ పునర్విభజన దక్షిణాది అంగీకరించదు.. దక్షిణాదిలో కుటుంబ నియంత్రణను సమర్థంగా అమలు చేశామని అన్నారు.ఉత్తరాది రాష్ట్రాల్లో కుటుంబ నియంత్రణ అమలు కాలేదు.. ఆర్థిక అభివృద్ధి, జీడీపీ, ఉద్యోగ కల్పనలో దక్షిణాది ముందుంది.. దేశానికి దక్షిణాది ఇచ్చేది ఎక్కువ.. మనకు తిరిగి వచ్చేది తక్కువ..డీలిమిటేషన్ రాజకీయంగా దక్షిణాదిని పరిమితం చేస్తుంది.. బాగా పని చేసిన మనకు శిక్ష వేస్తారా అని సీఎం రేవంత్ కేంద్రాన్ని ప్రశ్నించారు.

మొదటి పేజీ తరువాయి

# నడపలేరు

**హైదరాబాద్,మార్చి22(ప్రజా అక్షరం):**

కేంద్రం ప్రభుత్వం ఎప్పటి నుంచో కక్షపూరిత ధోరణితో దక్షిణాది రాష్ట్రాలపై అవలంబిస్తుందని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. ప్రజాస్వామ్యం మందబలం ఆధారంగా నడవరాదు అని పేర్కొన్నారు. చెన్నైలో జరిగిన దక్షిణ భారతదేశ రాష్ట్రాల పార్టీల సమావేశానికి కేటీఆర్ హాజరై మాట్లాడారు. కేసీఆర్ ఆధ్వర్యంలో 14ఏండ్ల పాటు తెలంగాణ ఉద్యమం నడిపించారని గుర్తుచేశారు. 14 సంవత్సరాల అనంతరం తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చుకున్నామని పేర్కొన్నారు. తమిళనాడు ప్రజలనుంచి అనేక అంశాలు స్ఫూర్తి తీసుకుంటామని తెలిపారు. అస్తిత్వం, హక్కుల కోసం కొట్లాడడంలో తమిళనాడు స్ఫూర్తిని చ్చిందన్నారు. ద్రవిడ ఉద్యమం సమైక్య దేశంలో తమ హక్కులు సాధించడానికి రాష్ట్రాలకు ఒక దిక్సూచీ లెక్క పని చేస్తుందన్నారు. డీలిమిటేషన్ వల్ల అనేక నష్టాలు, కేంద్ర ప్రభుత్వ వివక్షపూరిత విధానాలతో దక్షిణాది రాష్ట్రాలకు అనేక నష్టాలు కలుగుతాయని స్పష్టంచేశారు. మనమంతా ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నా మని, ప్రజాస్వామ్యం మందబలం ఆధారంగా నడవరాదు అని పేర్కొన్నారు. దేశానికి 36 శాతం జీడీపీలో భాగస్వామ్యం ఉన్న దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతున్నాయని పేర్కొన్నారు. డీలిమిటేషన్ కేవలం పార్లమెంట్ ప్రాతినిధ్యం తగ్గడమే కాదు.. ఆర్థికపరమైన నిధుల కేటాయింపుల్లో తీవ్రమైన నష్టం జరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. మొదటి నుంచి దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపుతుందన్నారు. ఎన్డీఏ పాలనలో దక్షిణాది రాష్ట్రాలపై వివక్ష మరింత పెరిగిందన్నారు. వివక్షను కొనసాగించేందుకు డీలిమిటేషన్ అంశాన్ని ముందుకు తీసుకొస్తుందన్నారు. బుల్లెట్ రైలు వంటి ప్రాజెక్టులను ఉత్తరాదికే పరిమితం చేయడం ఒక ఉదాహరణ అని.. జనాభా దామాషా ప్రకారం డీలిమిటేషన్ జరిగితేనే దేశ సమాఖ్య స్ఫూర్తికే విఘాతం కలుగుతుంది అని కేటీఆర్ పేర్కొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# హక్కుల కోసం బహుజనులు ఉద్యమించాలి

**సిద్దిపేట, మార్చి22(ప్రజా అక్షరం):**

బహుజనుల హక్కుల కోసం దేశవ్యాప్తంగా ఉద్యమించాల్సి అవసరం ఎమ్మెల్సీ కవిత అన్నారు. దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమంలో తెలంగాణ జాగృతి మొదటి వరుసలో ఉంటుంది అని కవిత పేర్కొ న్నారు. కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న అనంతరం ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు. బీసీ బిల్లులు ఆమోదం పొందితే మొక్కు చెల్లించుకుంటానని గతంలో ప్రకటన చేశానని. చట్టసభలు బిల్లలు ఆమోదించిన నేపథ్యంలో కొమురవెల్లిలో మొక్కు చెల్లించుకున్నానని తెలిపారు. తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ డిమాండ్‌కు ప్రభుత్వం తలొగ్గి వేర్వేరు బిల్లును పెట్టిందని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లులు ఆమోదం పొందిన రీత్యా ప్రభుత్వం తదుపరి అడుగు వేయాలని డిమాండ్‌చేశారు. చట్టాలను కేంద్రం నుంచి ఆమోదించుకొని అమలు చేసేందుకు ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఆమోదించిన చట్టాలను ఎవరైనా కోర్టుల్లో సవాలు చేస్తే ప్రభుత్వం గట్టిగా కొట్లాడాలి అని కవిత పేర్కొన్నారు. దేశంలో 50 శాతా నికి పైగా రిజర్వేషన్లు కల్పిస్తున్న రాష్ట్రాలు తెలంగాణతో సహా దాదాపు 10 ఉన్నాయన్నారు. ఈడబ్ల్యూస్ రిజర్వేషన్లు అమలైన తర్వాత తెలంగాణలో 54 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయన్న విషయాన్ని ప్రభుత్వం గమనించాలన్నారు. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి తొలిగిపోయిన నేపథ్యంలో కోర్టుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం గట్టిగా వాదించాలని కోరారు. రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాలకు కలిపి ఒకే బిల్లు పెడితే బీసీలకు అన్యాయం జరుగుతుందని తొలి నుంచి వాదిస్తున్నాం అని కవిత తెలిపారు. అసెంబ్లీ అవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్‌చేశారు. సమాజం పరిణితి చెందుతున్నా కొద్ది విస్మరించిన వర్గాలు ఒక్క చోటుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ బిల్లులు అంటే.. ఆ ఒక్క వర్గం లొల్లి కాదు ఇది అందరి లొల్లి అని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. కొమురవెల్లి మలన్నకు ప్రభుత్వం తరఫున కేసీఆర్ 130 ఎకరాల మాన్యం భూమిని అందించాలన్నారు. కేసీఆర్ హయాంలో కనీవినీ ఎరగని రీతిలో అభివృద్ధి జరిగిందని గుర్తుచేశారు. కొమురవెల్లి అభివృద్ధి కోసం బీఆర్ఎస్ హయాంలో చేసిన ఖర్చు రూ 50 కోట్లు.. తెలంగాణ రాష్ట్రానికి వరప్రదాయని అయిన ఒక రిజర్వాయర్‌కు మలన్న సాగర్ అని పేరు పెట్టుకోవడం జరిగింది అని కవిత గుర్తు చేశారు.

## స్టాలింగ్ మీటింగ్‌లో పాల్గొన్న అందరికీ

మొదటి పేజీ తరువాయి

# అవినీతి చరిత్ర

**హైదరాబాద్,మార్చి22(ప్రజా అక్షరం):**

స్టాలిన్ మీటింగ్‌లో అందరూ దొంగలేనని కేంద్ర మంత్రి బండిసంజయ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర నూతన బీజేపీ అధ్యక్షుడిగా బండి సంజయ్ అంటూ గత కొద్దిరోజులుగా ప్రచారం జోరుగా సాగుతున్న క్రమంలో 'నేను రాష్ట్ర అధ్యక్ష రేసులో లేను, నాకే రావాలని కోరుకోవడం లేదు' అని తేల్చి చెప్పేశారు. అలాగే సోషల్ మీడియా, మీడియాలో వచ్చే పేర్లపై, ప్రచారం చేసుకునే నేతలపై అధిష్టానం సీరియస్‌గా ఉందని వెల్లడించారు. డీలిమిటేషన్‌పై చెన్నైలో తమిళనాడు సీఎం స్టాలిన్ అధ్యక్షతన జరుగుతున్న దక్షిణాది రాష్ట్రాల సమావేశంపై స్పందించారు. స్టాలిన్ మీటింగ్‌లో ఉన్నది అందరూ దొంగలే అంటూ కామెంట్స్ చేశారు. లిక్కర్ స్కామ్, ల్యాండ్ స్కామ్ ముఠాలు మీటింగ్ పెట్టుకున్నాయని దుయ్యబట్టారు. మీటింగ్‌లో పాల్గొన్న పార్టీలకు అవినీతి చరిత్ర ఉందన్నారు. కేసీఆర్ కుటుంబానికి నోటీస్ ఎందుకు ఇవ్వవు రేవంత్ అని ప్రశ్నించారు. డీలిమిటేషన్ ప్రక్రియ ప్రారంభమే కాలేదని తెలిపారు. తమిళనాడులో డీఎంకే వెయ్యి కోట్ల లిక్కర్ స్కామ్ చేసిందని ఆరోపించారు. కేసీఆర్ పాలనలో రైతులకు పంట నష్ట పరిహారం ఇవ్వలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ఏర్పడి 15 నెలలు అయినా రైతులను పట్టించుకోవడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

# దేశ రాజకీయాలను మార్చే శక్తి యువతకు సాధ్యం

**గోదావరిఖని మార్చి 22**

**(ప్రజా అక్షరం ప్రతినిధి):-**

పెద్దపల్లి నోడల్ జిల్లా కి సంభందించిన వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ - 2025 మెగా ఈవెంట్ రెండో రోజు కూడా విజయవంతంగా పూర్తైంది. ఈ కార్యక్రమానికి మంచిర్యాల ఆర్డీవో మరియు సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ గూడూరి శ్రీనివాస రావు ముఖ్య అతిథిగా పాల్గొని యువతను ఉద్దేశించి స్ఫూర్తివంతంగా ప్రసంగించారు. వీరు మాట్లాడుతూ - భారతదేశ ఆర్థిక, సామాజిక,రాజకీయ పరిస్థితుల్లో మార్పు తేగలిగే శక్తి యువతలో దాగి ఉందని అన్నారు. అత్యధిక యువతను కలిగి ఉన్న భారత దేశంలో ఈ దేశ భవిష్యత్ ను నిర్ధారించే శక్తి యుక్తులను వెలికి తీయడంలో భాగంగా యువతలో నాయకత్వాన్ని పెంపొందించుకుని క్రమంలో భాగంగా యువ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించడం యువతకు కోసం కేంద్ర యువజన సర్వీసుల మంత్రిత్వ శాఖ డిజైన్ చేసిన అత్యుత్తమ కార్యక్రమం అని అన్నారు. ప్రతి ఒక్కరూ ఎలక్షన్ ప్రక్రియలో భాగస్వామ్యం కావాలని,ఒక మంచి నాయకుడు మీ యువతలో నుండే ఎదగాలని ఆకాంక్షించారు.ప్రభుత్వాన్ని నడిపించే ప్రతిభగల నాయకుడు వ్యవస్థ కి ఇరుసు లాంటి వారు కాబట్టి యువత ఈ దేశానికి ఇరుసులా పని చెయ్యాలి. గోదావరిఖని ప్రాంతంతో తనకున్న అనుబంధాన్ని నెమరు ఇసుకున్నారు. విద్యార్థులందరూ ఒక నిర్ధారిత, దీర్ఘ కాలిక లక్ష్యం పెట్టుకొని లక్ష్యాన్ని చేరుకోవడం కోసం 18 గంటలపాటు సాధన చెయ్యాలని సూచించారు. కష్ట పడకుండా ఆయాచితంగా రావాలని కోరుకోరాదన్నారు. లక్ష సాధనలో గురువుల మార్గ దర్శనం ఎంతో అదనపు ప్రయోజనం చేస్తుందన్నారు. ఈ క్రమంలో తను మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో చదువుకునే రోజులను గుర్తు చేసుకుంటూ, లెక్చరర్ నరసింగరావు ఇచ్చిన స్ఫూర్తి తోనే నేను మీ ముందు నిలబడ్డానని తెలిపారు. కాబట్టి భారతదేశానికి నేటి యువత చుక్కాని లాంటిదని ఆశాభావం వ్యక్తంచేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డా జై కిషన్ ఓజా మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా మరియు మంచిర్యాల జిల్లా యువకులు ఉత్సాహంగా యువ పార్లమెంట్ కార్యక్రమంలో పాల్గొంటున్నందుకు సంతోషంగా ఉందన్నారు. వన్ నేషన్, వన్ ఎలక్షన్:





పేవింగ్ థీ వే ఫర్ వికసిత్ భారత్ గురించి మీ అభిప్రాయాలను వ్యక్త పరచాలని కోరారు. పోటీలో ఉండడం ముఖ్యమని అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. యువ పార్లమెంట్ నోడల్ అధికారి ఏ సాంబశివ రావు మాట్లాడుతూ - విద్యార్థులకు వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ యొక్క ఉద్దేశ్యాన్ని మరియు ఆశయాన్ని వివరించారు. పోటీలో ఉన్నవారు మాట్లాడేటప్పుడు పాటించవలసిన నిబంధనలు, ప్రమాణాల గురించి వివరంగా పేర్కొన్నారు.పెద్దపల్లి ఐడి కాలేజీ నుండి ప్రిన్సిపల్ డా. లక్ష్మీ నరసయ్య, సీనియర్ అధ్యాపకులు డా. అనంతుల సతీష్ కుమార్ ప్రత్యేక పరిశీలకులుగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి స్టాఫ్ సెక్రటరీ డా. సుబ్బారావు వ్యాఖ్యాత వ్యవహరించారు. ఎన్ఎస్ఎస్. కోఆర్డినేటర్లు డా ఏం.నరేష్,డా.డి కిరణ్మయి, ఎన్ సీ సీ ఆఫీసర్ లెఫ్టినెంట్ బి తిరుపతి, డా.శారద, డా. శంకరయ్య, డా.అజయ్ కుమార్, శ్రీదేవి, డా. స్రవంతి,సమత, డా. రామకృష్ణ, డా.సురేష్, డా. రవీందర్, కిరణ్ కుమార్ తో పాటు ఇతర అధ్యాపకులు, విద్యార్థులు, వాలంటీర్లు, ఎన్సీసీ కాడేట్స్, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**రామన్నపేట మార్చ్ 22**

నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా నకిరేకల్ నియోజకవర్గ కేంద్రమైన నకిరేకల్ నందు ప్రజా అవసరాల నిమిత్తం నకిరేకల్ పోలీసు స్టేషన్ ప్రస్తుతం ఉన్న బస్టాండ్ లోకి అక్కడ ఉన్న బస్టాండ్ ని నకిరేకల్ మెయిన్ సెంటర్ నందు ఉన్న పోలీసు స్టేషన్ ప్రాంతానికి తరలించి అభివృద్ధి చేయుటకు అవసరమయ్యే నిధులు మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ ని కోరిన., నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ కార్యక్రమంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు , భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి ఉన్నారు..



# వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి అద్దాల పంపిణీ

**నారాయణపేట, మార్చి 22 (ప్రజా అక్షరం ప్రతినిధి):**

మక్తల్ మండలంలోని మంతన్ గౌడ్ గ్రామంలో శనివారం మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి సహకారంతో లయన్స్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో కంటి శస్త్ర చికిత్స చేసుకున్న వారికి అద్దాలను అందజేయడం జరిగింది.మఖ్తల్ నియోజకవర్గం మక్తల్ మండలం మంతన్ గౌడ్ గ్రామంలో వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి ఆధ్వర్యంలో ఇటీవల ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించగా దాదాపు 52మందికి సమస్యలు గుర్తించి, మహబూబ్ నగర్ లోని కందూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రిలో ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు పూర్తి చేశారు. తిరిగి మంతన్ గౌడ్ గ్రామానికి చేరుకున్న వారికి శనివారము రోజు ఉచిత కంటి అద్దాలు, మందులు, పండ్లు బ్రెడ్లు ఉచితంగా అందజేశారు. కంటి శస్త్ర చికిత్సలు చేసుకున్న వారు ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో సైతం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతున్న శ్రీహరి అన్న సేవా సమితి కి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే గారు తెలపడం జరిగింది , కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు గౌడ్, కృష్ణయ్య గౌడ్ , కృష్ణ , , కార్తీక్, శ్రీహరన్న సేవా సమితి సభ్యులు ఏ. రవికుమార్, నూరుద్దీన్ , అసముద్దీన్, బోయ నరసింహ , రామ్ రెడ్డి లయన్స్ ఆసుపత్రి సిబ్బంది సత్యం గౌడ్, ఖాజాద్దీన్ మంతన్ గౌడ్ గ్రామ నాయకులు పాల్గొన్నారు.



# మంద కృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం



గోదావరిఖని మార్చి 22

(ప్రజా అక్షరం ప్రతినిధి):-

శుక్రవారం అంతర్గాం మండల కేంద్రంలో రాష్ట్ర శాసనసభలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదం తెలిపిన సందర్భంగా ఎంఎస్పి మండల కన్వీనర్ గోడిసెల దుర్గయ్య ఆధ్వర్యంలో పద్మశ్రీ గ్రహీత ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు ఉద్యమ నాయకులు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి టపాసులు పేల్చి మిఠాయిలు పంపిణీ చేసి నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు.అందులో భాగంగానే మాదిగ ముద్దుబిడ్డలైనటువంటి అమరవీరులకు నివాళులర్పించి వారికి సంతాపం తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి అంతర్గాం మండల ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ మడిపల్లి దశరథం ముఖ్యఅతిథిగా విచ్చేసి రాష్ట్ర శాసనసభలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా వారు మాట్లాడుతూ అసమానతలకు గురైన మాదిగ ఉప కులాలకు విద్యా ఉపాధి రాజకీయ రంగాలలో వివక్షకు గురైనటువంటి మాదిగ కులాలు మరియు అణగారిన సమాజాన్ని చైతన్యవంతం చేస్తూ అహర్నిశలు అలుపెరగకుండ ఉద్యమాన్ని సజీవంగా నిలబెట్టి ఉద్యమాన్ని విజయతీరాలకు చేర్చి వర్గీకరణ ను సాధించిన మంద కృష్ణ మాదిగ కృషి మరువలేనిదని కొనియాడారు.అదేవిధముగా సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో రాష్ట్ర శాసనసభలో వర్గీకరణ బిల్లు ఆమోదం పొందిన శుభ సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా ఉద్యమం మొదలైనప్పటి నుండి ఎమ్మార్పీఎస్ పక్షాన అండగా ఉండి మా విజయానికి బలపరిచిన అన్ని రాజకీయ పార్టీలకు మరియు అన్ని కుల సంఘాలకు ఎంఆర్పిఎస్, ఎంఎస్పి కార్యకర్తలకు నాయకులకు సీనియర్ నాయకులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఆధ్యకులు గద్దల తిరుపతి ,పుల్లురి రత్నాకర్ మండల ప్రధానకార్యదర్శి మండల కార్యదర్శి ఉప్పెరేట్ శ్రీనివాస్ ఇండిబిల్లి రవిందర్ అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు,జూల లింగయ్య సీనియర్ నాయకులు ఇ.రామక్రిష్ణ, జూల రవి మాదిగ మిత్ర మండలి జిల్లా నాయకులు జూల రాజేష్ ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి,కొంకటి నరెందర్ ఎమ్మార్పీఎస్ ముర్మూర్ గ్రామ అధ్యక్షులు, జూల సారయ్య ఎంఎస్పి ముర్మూర్ గ్రామ అధ్యక్షులు,కోంకటి నరేందర్, గోడిషెల రవిబాబు,గౌశిక లింగయ్య,లంక చిన్న, జూల నరేష్ మరియు వివిధ గ్రామాల ఎమ్మార్పీఎస్ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దోషులకు శిక్ష పడడంలో బాధ్యతగా వ్యవహరించాలి

:- కన్వెన్షన్ శాతం పెంచాలి

:- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ

గోదావరిఖని మార్చి 22

(ప్రజా అక్షరం ప్రతినిధి):-

నేరస్థులకు శిక్ష పడితేనే నేరాల సంఖ్య తగ్గుతుందని, బాధితులకు న్యాయం జరిగే విధంగా కోర్టు కానిస్టేబుళ్లు కృషి చేయాలని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిశోరే ఝూ అన్నారు.రామగుండము కమిషనరేట్ కార్యాలయంలో పెద్దపల్లి, మంచిర్యాల జోన్ లలో పనిచేస్తున్న కోర్టు డ్యూటీ అధికారులు, లైజనింగ్ అధికారులతో సీపీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సిపి మాట్లాడుతూ నేరస్థులకు శిక్షపడే విధంగా సాక్షులను ప్రవేశపెట్టి ట్రయల్ సజావుగా జరిగేలా చూడాలని సీపీ సూచించారు. కోర్టులో బాధితులకు న్యాయం జరిగే విధంగా మానవత్వం తో మెదలాలి, దోషులకు శిక్ష పడడంతో కోర్టు కానిస్టేబుళ్ల బాధ్యత చాలా కీలకమైదని, నేరస్థులకు వారెంట్స్, సమన్లు సత్వరమే ఎగ్జిక్యూట్ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కోర్టు ప్రాసిక్యూషన్‌కు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు తెలియజేయాలని, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సలహాలు, సూచనలు పాటించాలని, కోర్టులో పెండింగ్‌లో ఉన్న ట్రయల్ కేసులు, వారెంట్లు, సమన్లు సీసీటీఎన్ఎస్‌లో డాటా ఎంట్రీ చేయాలని సూచించారు. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటే బాధితులపై మనపై నమ్మకం పెరుగుతుందన్నారు. మేజిస్ట్రేట్ బాధితులు కోర్ట్ డ్యూటీ కానిస్టేబుల్ మంచిగా క్రమశిక్షణ, నిబద్ధతతో పని చేస్తారని నిందితులకు శిక్ష పడడంలో చాలా కృషి చేశాడు అని చెప్పాలి. ఏదైనా నేరం చేసిన వారికీ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులకు తప్పకుండా శిక్షపడేలా కృషి చేయాలి.అలాగే కోర్ట్ డ్యూటీ విధుల్లో క్రమశిక్షణ నిబద్ధతతో పనిచేస్తూ హత్య మరియు హత్య యత్నం,చీటింగ్ కేసులలో నిందితులకు శిక్షలు పడే విధంగా కృషిచేసిన మరియు లోక్ అదాలత్ కేసులలో ప్రతిభ చూపిన కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ కి సిపి చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేయడం జరిగింది.సమీక్ష సమావేశంలో అదనపు డీసీపీ(అడ్మిన్) రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు, టాస్క్ ఫోర్స్ ఏసీపీ మల్లా రెడ్డి, లీగల్ సెల్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ, సీసీఆర్‌బీసీ ఇన్‌స్పెక్టర్ సతీష్, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, సిసి హరీష్ తో పాటు పెద్దపల్లి, మంచిర్యాలజోన్‌ల కోర్టు డ్యూటీ ఆఫీసర్లు పాల్గొన్నారు.




# మహేష్ కుటుంబాన్నికి అన్ని విధాలుగా ఆదుకోవాలి

- ఉద్యోగ అవకాశం కల్పించాలి... - కోటి రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలి - బాధ్యులపై చర్య తీసుకోవాలి - మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి డిమాండ్





నారాయణపేట, మార్చి 22

(ప్రజా అక్షరం ప్రతినిధి):

అధికారుల నిర్లక్ష్యంతో విద్యుత్ ఘాతానికి మృతి చెందిన మహేష్ కుటుంబానికి ఉద్యోగం అవకాశం కల్పించి ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఉదయం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యుత్తు ఘాతానికిమృతి చెందిన మహేష్ మృతదేహాన్ని పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఆ కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న యువకుడు మృతి చెందడం వలన ఆ కుటుంబం రోడ్డు పైన పడింది అన్నారు. కుటుంబము మహేష్ పైననే ఆధారపడిందని అందుకు కోటి రూపాయల నష్టపరిహారం శాఖ పర్యంగా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. మహేష్ మృతికి ప్రధాన బాధ్యులైన వారిపై శాఖ పరమైన చర్యలు వెంటనే చేపట్టాలని ఆయన ఆయన డిమాండ్ చేశారు. సిబ్బంది నిర్లక్ష్యం వలన మహేష్ మృతి చెంది 24 గంటలు గడిచిన పై అధికారులు ఇప్పటివరకు బాధ్యులపై చర్యలు తీసుకోకపోవడం పట్ల ఆయన అనుమానాలను వ్యక్తం చేశారు. విద్యుత్ సబ్స్టేషన్లు మద్యం షాపులుగా మారి కిందిస్థాయి సిబ్బంది ఎప్పుడు చూసినా మద్యం మత్తులో ఉండడం వల్లనే ఈ సంఘటన జరిగిందని దీనికి శాఖ పరమైన చర్యలు తీసుకోకపోతే పార్టీ పరంగా ఆందోళన కార్యక్రమంలు చేపట్టడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. మృతుని కుటుంబానికి న్యాయం జరిగే వరకు తాను వెంబడే ఉంటానని వారి తల్లిదండ్రులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించి శాంతింపజేశారు చేశారు మాజీ ఎమ్మెల్యే వెంబడి మాజీ మార్కెట్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జుట్ల చిన్న హనుమంతు ప్రధాన కార్యదర్శి చందాపురం అశోక్ కుమార్ గౌడ్ ఆ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం నియోజకవర్గాన్ని టూరిజం ప్రాంతంగా తీర్చిదిద్దాలి

:- అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే మక్కాన్ సింగ్

గోదావరిఖని మార్చి 22

(ప్రజా అక్షరం ప్రతినిధి):-

రామగుండం నియోజకవర్గం పరిశ్రమలకు, ఆధ్యాత్మికతకు పుట్టినిల్లు అని రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు. అసెంబ్లీలో ఎమ్మెల్యే ఈ విషయాలను ప్రస్తావిస్తూ రామగుండం నియోజకవర్గంలో ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద నిరంతరం 5 టీఎంసీల నీరు ఉంటుందని,ఇదే ప్రాంతంలో రిసార్ట్స్ ఏర్పాటు చేసి టూరిజం ప్రాంతంగా అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. తద్వారా ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.అంతే కాకుండా రాముని గుండాల గుట్ట, త్రిలింగ రాజరాజేశ్వర స్వామి ఆలయం,గోదావరి నది పరీవాహక ప్రాంతం ఆధ్యాత్మికతకు సూచికగా ఉన్నాయన్నారు.మరోవైపు సింగరేణి సంస్థకు సంబంధించిన 7 ఎల్ఈపి బొగ్గు గనిని మైనింగ్ టూరిజం గా గతంలో ఏర్పాటు చేసి ప్రస్తుతం మూసివేశారన్నారు. దానిని యధావిధిగా ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.అదేవిధంగా ఈ ప్రాంతంలో పారా గ్లైడింగ్, హాట్ బెలూన్స్, మైనింగ్ టూరిజం టెంపుల్స్ ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. నది ప్రాంతంలో బోటింగ్ తదితర ఏర్పాట్లను చేయాలని కోరారు.



# జీడికే 2 ఇంక్లైన్ లో బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ క్యాలెండర్ పంపిణీ

గోదావరిఖని మార్చి 22 (ప్రజా అక్షరం ప్రతినిధి):-

శనివారం సింగరేణి బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిడికే 2 ఇంక్లైన్ లో బిసి అసోసియేషన్ క్యాలెండర్ ను యునియన్ నాయకులకు, అధికారులకు,ఉద్యోగులకు పంపిణీ చేయటం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి బిసీ అసోసియేషన్ జిడికే 2 ఇంక్లైన్ ఫిట్ సెక్రటరీ సల్కం రంజిత్ కుమార్ అధ్యక్షతన నిర్వహించటం జరిగింది.ఈ సందర్భంగా జిడికె 2 ఇంక్లైన్ ఉద్యోగులు బీసీ అసోసియేషన్ ప్రెసిడెంట్ వసంత్ కుమార్ మరియు బీసీ లైజనింగ్ ఆఫీసర్ పెరుమాళ్ళ శ్రీనివాస్, డాక్టర్ మధు వారిని శాలువాతో సన్మానించడం జరిగింది.బీసీ యొక్క ఐక్యతలో ఉండే శక్తిని వివరిస్తూ సింగరేణి బీసీ ఉద్యోగులు కలిసికట్టుగా ఉంటూ బీసీ అభ్యున్నతికి పాటుపడాలని తెలిపారు.ఈ కార్యక్రమానికి జనరల్ సెక్రెటరీ వూట్ల దేవాచారి, ట్రెజరర్ దేవులపల్లి రాజేందర్, వైస్ ప్రెసిడెంట్ చందా శ్రీనివాస్, చిందం శ్రీనివాస్ కోలా మల్లేశం హనుమాన్ల నవీన్ మరియు అన్ని గనుల కార్యదర్శులు నాయకులు పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం అందజేత

భువనగిరి రూరల్ మార్చి 22 (ప్రజా అక్షరం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామానికి చెందిన ఓరిగంటి శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న సామజిక వేత్త, బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు,డా. ర్యాకల శ్రీనివాస్ మృతుడు కుటుంబం ఇంటికి వెళ్లి పరమా ర్శించి 5వేలు ఆర్థిక సహాయం అందజేశారు.భవిష్యత్తు లో ఆ కుటుంబానికి అండగా ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు వరిగంటి రమేష్ గౌడ్ టిఆర్ఎస్ గ్రామ ప్రధాన కార్యదర్శి బొమ్మరపు బాలరాజు రాంపల్లి మల్లేష్ వరి వంటి కృష్ణ ఓరిగంటి నాగరాజు కృష్ణ గ్రామ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది



# పోలీస్ కుటుంబాలకు అండగా నిలుస్తాం

:- పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ

గోదావరిఖని మార్చి 22 (ప్రజా అక్షరం ప్రతినిధి):-

రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ మంచిర్యాల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ కె. నాగరాజు హెచ్ సి.444 గుండెపోటుతో మరణించగా ఆయన భార్య విజయ కుమారి కి భద్రత ఎక్స్గ్రేషియా 7,84,762/- రూపాయల చెక్ ను శనివారం రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ తన కార్యాలయంలో అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా మరణించిన హెడ్ కానిస్టేబుల్ వారి కుటుంబ ప్రస్తుత స్థితిగతులను సీపీ అడిగి తెలుసుకోవడంతో పాటు,వారి కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వపరంగా అందాల్సిన ఇతర బెనిఫిట్లను తక్షణమే అందజేసేవిదంగా చూస్తామని తెలియజేశారు.పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చడం తో పాటు వారి కుటుంబాలకి అండగా ఉంటామని సీపీ అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, ఏఓ శ్రీనివాస్ , సూపరిండెంట్ సంధ్య, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం పాల్గొన్నారు.



# అసెంబ్లీ బడ్జెట్ జీరో అవర్స్ లో అవర్స్ లో మాట్లాడిన మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి

నారాయణపేట, మార్చి 22 (ప్రజా అక్షరం ప్రతినిధి ):





తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా శనివారం జీరో అవర్ లో మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు డా"వాకిటి శ్రీహరి మాట్లాడుతూ గత BRS ప్రభుత్వ హయంలో యాదవ సోదరుల కు సబ్సిడీపై గొర్రె పిల్లలను ఇప్పిస్తామని చెప్పి సుమారు 300 కోట్ల రూపాయల డిడి లను కట్టించుకొని ఇవ్వకుండా మోసం చేసారని అన్నారు. అందులో భాగంగానే గత BRS ప్రభుత్వం లోని పశు సంవర్ధక శాఖ లో సుమారు 700 కోట్లా రూపాయల అవినీతి జరిగిందని, అప్పటి ఏసీబీ అధికారులు ఇట్టి శాఖ అధికారులపై ఏసీబీ దాడులు కూడా నిర్వహించారు అని అన్నారు. అదేవిదంగా గత ప్రభుత్వంలో మత్స్యకారులకు జీవనాధారం అయిన చేప పిల్లల పంపిణీ కాంట్రాక్టు ను ఆంధ్రప్రాంతం వాళ్లకు కట్టబెట్టి ఎన్నో అవకతవకలకు పాల్పడి,మత్స్యకారుల ను పెద్ద ఎత్తున గత BRS ప్రభుత్వం మోసం చేసిందన్నారు. కానీ ఇప్పటి ప్రజా ప్రభుత్వం అయిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరిని దృష్టిలో పెట్టుకొని అందులో భాగంగా పశు సంవర్దక శాఖ ఆధ్వర్యంలో 1657 కోట్ల రూపాయల బడ్జెట్ పెట్టి మన వెనకబడ్డ జాతుల అభివృద్ధికి కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రతి ఒక్కరు కృతజ్ఞతలు తెలియజేయాలని గౌరవ ఎమ్మెల్యే అన్నారు .

## నీటి సంరక్షణపై విద్యార్థులకు అవగాహన..

**నారాయణపేట, మార్చి 22 (ప్రజా అక్షరం ప్రతినిధి):**

జల సంరక్షణ దినోత్సవం పురస్కరించుకొని శనివారం పట్టణంలోని మఖ్తల్ న్యూనోబెల్ టాలెంట్ స్కూల్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులను పాలమూరు మయూరి ఈకో పార్క్ కు విహారయాత్ర తీసుకెళ్లి చెట్లు, మొక్కలు, నీటి పొదుపు పై వివరించారు. నీటిని చాలా జాగ్రత్తగా సంరక్షించాలని, నీటిని వృథా చేయరాదని సూచించారు. ప్రతి ఒక్కరి చేత నీటిని పొదుపు చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమం లో డైరెక్టర్ నాగరాజు, ప్రిన్సిపాల్ నిర్మల్ , డైరెక్టర్ నింగప్ప, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు.



## గుడిబండలో ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం..

**దేవరకద్ర, మార్చ్ 22 (ప్రజా అక్షరం న్యూస్)**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం గుడిబండలో శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి చిత్రపటాలకు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న ఎస్సీ వర్గీకరణను పరిష్కరించినందుకు గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కూడలి వద్ద ముఖ్యమంత్రి తో పాటు ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు గౌని అమరేశ్వర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, చంద్రారెడ్డి, ఏ.శ్రీనివాసరెడ్డి, లింగన్న, బాలయ్య, మన్యం, చంద్రయ్య, శ్రీనివాసులు, రవి, నర్సింలులతోపాటు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరూ

### సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్

**నారాయణపేట, మార్చి 22 (ప్రజా అక్షరం ప్రతినిధి):**

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరనీ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో వివిధ రంగాలలో అసంఘటిత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ధర్నాలు ఆందోళనలు నిర్వహిస్తున్నది. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రాజ్, సిపిఎం మండల నాయకులు ఎల్లప్పను అక్రమంగా శుక్రవారం ఉదయం దాసరి దొడ్డి గ్రామంలో ముందస్తు హౌస్ అరెస్ట్ చేయడం. నిరంకుశ పాలనకు నిదర్శనమని విమర్శించారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక వర్గ సమస్యలు పరిష్కరించకుండా కార్మిక నేతలను అరెస్టు చేయడం దారుణమని విమర్శించారు. ఈరోజు మక్తల్ మండలంలోని దాసరి దొడ్డి గ్రామంలో సిఐటి సిపిఎం నేతలను పోలీసులు వచ్చి హౌస్ అరెస్ట్ చేయడం ఏమైనా చర్యని విమర్శించారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక నేతలను అరెస్టు పైన ప్రభుత్వం దృష్టిపెట్టడం కంటే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.




## భర్తను హతమార్చిన భార్య రిమాండ్ కు తరలింపు:

### మరికల్ సిఐ రాజేందర్ రెడ్డి

**నారాయణపేట, మార్చి 22 (ప్రజా అక్షరం ప్రతినిధి):**

నర్వ పోలీస్ స్టేషన్ పరిధిలోని లంకాల గ్రామానికి చెందిన పాలెం అంజన్న అనే వ్యక్తి మృతికి కారణమైన నిందితురాలు, భార్య పాలెం రంగమ్మ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని మరికల్ సీఐ రాజేందర్ రెడ్డి మరికల్ సర్కిల్ ఆఫీస్ లో పత్రికా సమావేశం ఏర్పాటు చేసి నిందితురాలి వివరాలు వెల్లడించారు. కేసు వివరాలు..... నర్వ మండలం లంకాల గ్రామనికి చెందిన పాలెం అంజన్న తండ్రి సవరన్న, వయస్సు 41 సం.లు, వృత్తి చిట్టెం నర్సిరెడ్డి డిగ్రీ కళాశాలలో అటెండర్. అనే వ్యక్తి తేది:20.03.2025 నాడు రాత్రి ఏడు గంటల తర్వాత నేరస్తురాలైన భార్య పాలెం రంగమ్మ భర్త పాలెం అంజన్న, వయస్సు 35 సం.లు మృతుడైన అంజనతో పొలం విషయంలో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. మృతుడైన అంజన్న పేరు మీద ఉన్న 5 ఎకరాల భూమిని తన పేరు మీద చేయకుండా పాలివారికి చేయడంపై మరియు భూమి రిజిస్ట్రేషన్ చేయడం ద్వారా వచ్చిన డబ్బులు తనకు ఇవ్వలేదనీ కోపంతో భర్త తాగిన మైకంలో ఉన్న సమయంలో భర్త ఎదలపై కూర్చొని పొడవాటి తగ్గి తాడుతో భర్త మెడకు గట్టిగా బిగించి ఊపిరాడకుండా చేసి చంపినాదని అట్టి మృతికి కారణమైన నిందితురాలును అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని సిఐ రాజేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్వ ఎస్ఐ కుర్మయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# సైబర్ వారియర్స్ - సైబర్ బాధితులకు అండగా ఉండాలి

### సైబర్ క్రైమ్ ఇంచార్జ్ సిఐ గోపాల్

**నారాయణపేట, మార్చి 22**

**(ప్రజా అక్షరం ప్రతినిధి):**

సైబర్ నేరం జరిగిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి సమాచారం అందించాలని సైబర్ క్రైమ్ బాధితులకు మెరుగైన సేవలు అందించేందుకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్లో ఉన్న సైబర్ వారియర్స్ కి శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సైబర్ క్రైమ్ ఇన్చార్జ్ సిఐ గోపాల్ ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ... జిల్లాలో జరుగుతున్న సైబర్ నేరాలు, ప్రజలు మోసపోతున్నా తీరు, నమోదైన కేసులలో ఫ్రీజ్ అయిన అమౌంటు, పోగొట్టుకున్నా అమౌంట్ బాధితులకు తిరిగి అందజేసేందుకు తీసుకుంటున్న చర్యలపై వారిని అడిగే తెలుసుకొని సిఐ వారికి పలు సూచనలు చేయడం జరిగింది. సైబర్ నేరానికి గురైన బాధితుల సమాచారం మీకు తెలిస్తే వెంటనే బాధితులతో 1930 టోల్ నెంబర్కు గాని లేదా డయల్ 100 కి గానీ,(www.cybercrime.gov.in) ఎన్సిఆర్పి పోర్టల్ లో గాని సంప్రదించాలని సూచించారు. సైబర్ మోసానికి గురైన బాధితులకు గోల్డెన్ అవర్ అని ఉంటుందని ఆ సమయంలోపలనే 1930 కి సమాచారం ఇస్తే వారి అమౌంట్ ని ఫ్రీజ్ చేయడం, బాధితులకు అందించడం జరుగుతుందని, సైబర్ వారియర్స్ సైబర్ నేరం ద్వారా మోసపోయిన డబ్బులను త్వరగా ఇప్పించే విధంగా నూతన పద్ధతిని సైబర్ వారియర్స్ కు తెలియజేయడం జరిగిందని, పూర్తి అవగాహనతో కోర్టు ద్వారా వీలైనంత త్వరగా బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. ఇదివరకే సైబర్ నేరగాళ్ల ద్వారా మోసపోయిన వ్యక్తులు ఎవరన్నా ఉంటే వారి డబ్బు బ్యాంకులో ఫ్రీజ్ అయి ఉన్నట్లయితే మీరు వీలైనంత త్వరగా డబ్బులు తిరిగి వచ్చే విధంగా కృషి చేయాలని తెలియజేశారు. ప్రజలు సైబర్ నేరాలకు గురికాకుండా తస్మాత్ జాగ్రత్త గా ఉండాలని ఒకవేళ సైబర్ నేరానికి గురైతే వీలైనంత త్వరగా 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని సిఐ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఎస్సై శ్రావణ్ కుమార్, ఐటీ కోర్ రమేష్, పోలీస్స్టేషన్లోని సైబర్ వారియర్స్, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్ పాల్గొనడం జరిగింది.



# ఈ నెల 28న జరిగే ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నాను జయప్రదం చేయండి

### సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్

**తుర్కపల్లి మార్చి 22**

**ప్రజా అక్షరం న్యూస్**

సీపీఎం పార్టీ మండల కమిటీ సమావేశం సీనియర్ నాయకులు కొక్కొండ లింగయ్య అధ్యక్షతన జరిగింది, ఈ సమావేశంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ మాట్లాడుతూ మండలంలో స్పెషల్ అధికారుల పాలనలో గ్రామాల లో అభివృద్ధి పనులు కుంటూ పడ్డాయని, ఆవేదన వ్యక్తం చేశారు తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి దాదాపు 15 నెలలు కావస్తున్నా, ఎన్నికల హామీల్లో భాగంగా ఆరు గ్యారంటీలలో దాదాపు 418 రకాల హామీలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేస్తామని చెప్పి ఎన్నికల్లో గెలిచి 15 నెలల కాలం అయ్యింది, వారి హామీలలో భాగంగా ఉచిత బస్సు సౌకర్యం పూర్తిగా అమలు చేస్తూ, మిగతా గ్యారంటీల్లో పూర్తిగా అమలు చేయలేని పరిస్థితి ఉన్నది, గ్రామాలలో పెన్షన్స్ మంజూరు గాక దాదాపు రెండు సంవత్సరాల కాలమైంది,అర్హత కలిగిన పేద ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారని, అలాగే పెన్షన్స్ ను డబుల్ చేస్తామన్న హామీని ఇచ్చి ఇంతవరకు చేయలేదు,వెంటనే అర్హత కలిగిన పేద ప్రజలకు నూతన పెన్షన్లు మజురు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, మండలంలో ఇండ్లు లేనిపేద ప్రజలు గత 10 సంవత్సరాలు గా ఆశగా ఎదురు చూసిన ప్రజలకు కాంగ్రెస్ అధికారంలో కి వచ్చి 15 నెలలు అయినా ఇండ్లు,ఇండ్ల స్థలాలు ఇవ్వలేదు అని, వెంటనే పేద ప్రజలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేని పేదలందరికీ ఇండ్లు,ఇండ్ల స్థలాలు ఇవ్వాలని,రేషన్ కార్డులు లేని పేద ప్రజలు నూతనంగా రేషన్ కార్డులు మంజూరు కాక గత 10 సంవత్సరాలుగా ఎదురు చూస్తూ,అర్ధాకలితో అలమటిస్తున్నారని ప్రభుత్వం వెంటనే పేద ప్రజలకు నూతన రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కొరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 28న తలపెట్టిన ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నాను జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కొక్కొండ లింగయ్య గడ్డమీది నరసింహ తలారి మాతయ్య తూటి వెంకటేశం ఆవుల కలమ్మ గుండెబోయిన వెంకటేశం తదితరులు పాల్గొన్నారు



# అడవి అజిలాపురం లిఫ్ట్ ఇరిగేషన్ కు రూ. 32 కోట్ల5 లక్షల మంజూరు..

### -ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చేతులమీదుగా జీవో కాపి అందుకున్న దేవరకద్ర ఎమ్మెల్యే..

**దేవరకద్ర, మార్చి 22**

**(ప్రజా అక్షరం న్యూస్)**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని దేవరకద్ర మండలం అడవి ఆజిలాపురం లిఫ్ట్ ఇరిగేషన్ కు శనివారం ప్రభుత్వం రూ. 32 కోట్ల 5 లక్షల నిధులను మంజూరు చేసింది. అట్టి నిధుల మంజూరు కాపీని హైదరాబాద్ లో ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చేతుల మీదుగా దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అందుకున్నారు. దీంతో అడవి అజిలాపురం గ్రామస్తుల దశాబ్దాల కలకు మోక్షం లభించింది. దేవరకద్ర మండలంలో ప్రఖ్యాతిగాంచిన కోయిల్ సాగర్ ప్రాజెక్టుకు కూత వేటు దూరంలో ఉన్న అడవి అజిలాపురం గ్రామానికి గత కొన్నేళ్ళుగా సక్రమంగా సాగనీరు రాక ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఆనాడు ప్రతిపక్ష నాయకుడిగా, ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆ ప్రాంత ప్రజల కష్టాలను చూసిన ప్రస్తుత ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి చలించిపోయారు. అజిలాపురం గ్రామానికి ఎలాగైనా లిఫ్ట్ ఏర్పాటు చేసి పుష్కలంక సాగునీరు తీసుకు వస్తానని అప్పట్లో ఎన్నికల్లో గ్రామస్తులకు మధుసూదన్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆ హామీ ప్రకారం ఆ తర్వాత ఎన్నికల్లో గెలిచిన మరుక్షణం నుండి లిఫ్ట్ ఇరిగేషన్ సాధనకు పట్టువదలని విక్రమార్కుడిలా కృషి చేస్తూనే వచ్చారు. ఈ సందర్భంగా అడవి అజిలాపురం గ్రామ ప్రజల కష్టాలను ముఖ్యమంత్రి, ఇరిగేషన్ శాఖ మంత్రి దృష్టికి మధుసూదన్ రెడ్డి పలుమార్లు తీసుకెళ్లారు. దీంతో ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ప్రత్యేక చొరవతో అడవి అజిలాపురం లిఫ్ట్ ఇరిగేషన్ కు ప్రభుత్వం ఈ నిధులను మంజూరు చేసింది. దీంతో అడవి ఆజిలాపురం లిఫ్ట్ ఇరిగేషన్ సాధనలో ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి విజయం సాధించారు. లిఫ్ట్ ఇరిగేషన్ కు ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో అడవి అజిలాపురం గ్రామస్తులు హర్షం వ్యక్తపరుస్తున్నారు. అడవి అజిలాపురం లిఫ్ట్ ఇరిగేషన్ కు నిధులు మంజూరు చేయడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి లకు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి దేవరకద్ర మండల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.



# ఉపాధి కూలీలకు రావలసిన పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలి...

### "పే స్లిప్" లు ఇవ్వాలి,సమ్మర్ అలవెన్స్ ను అమలు చేయాలి

### సిర్వంగి స్వామి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డిమాండ్

**వలిగొండ మార్చ్ 22**

**ప్రజా అక్షరం ప్రతినిధి**

ఉపాధి కూలీలకు 6 వారాల నుండి రావలసిన పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని, అందరికీ "పే స్లిప్పులు" అందించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. శనివారం రోజున మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలోని జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీల సమస్యలను తెలుసుకొని ఆయన మాట్లాడుతూ గత ఆరు వారాల నుండి కూలీలు పనిచేసిన వారికి రావలసిన కూలీ డబ్బులను బకాయిలో పెట్టిందని వెంటనే పెండింగ్ బకాయిలను చెల్లించాలని, అదేవిధంగా పే స్లిప్పులు రాకపోవడంతో కూలీలకు వేతనాలు ఎన్ని పడుతున్నాయో అర్థం కాని పరిస్థితులు ఉన్నాయని వెంటనే పే స్లిప్పులు అందించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఎండాకాలం సీజన్ ప్రారంభం కావడం వల్ల ఎండ తీవ్రత పెరిగిందని వెంటనే పని ప్రదేశాల్లో నీడ కోసం టెంటు, మరియు మంచినీటి వసతిని కల్పించాలని సమ్మర్ అలవెన్స్ లేకుండా గత ప్రభుత్వం తొలగించిందని వెంటనే సమ్మర్ అలవెన్స్ ను ప్రకటించి కూలీలకు అందించాలని డిమాండ్ చేసారు వెంకటాపురం మధిర గ్రామంగా వేములకొండలో ఉన్న మత్స్యగిరి కాలనీ నుండి పనులకు రావడానికి సుమారు మూడు కిలోమీటర్లు కూలీలు నడవాల్సి వస్తున్నందున అదనంగా రవాణా చార్జీలు చెల్లించాలని డిమాండ్ చేశారు అనంతరం గ్రామ ఉపాధి కూలీల కమిటీని 15 మందితో ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా జక్కల నరసింహ, కార్యదర్శిగా జాలవరమ్మ, ఉపాధ్యక్షులుగా చిలుముల సూర్యకళ, కొత్త కవిత,ఎలగందుల భాగ్య, సహాయ కార్యదర్శులుగా మొగిలిచర్ల లావణ్య, జక్కల రాములు, జక్కల మంజుల తోపాటు మిగతా వారిని కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ మండల నాయకులు కర్లకంటి యాదయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు కంబాలపల్లి సరిత తదితరులు పాల్గొన్నారు.



# ఏప్రిల్ 1న ఏఐవైఎఫ్ మండల మహాసభలను జయప్రదం చేయండి- ఏ ఐ వై ఎఫ్

**వలిగొండ నుండి తొర్రూరు వరకు రోడ్డు విస్తరణ జరుగుతున్న పనుల నాణ్యత లోపాలపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి -ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్**

వలిగొండ మార్చ్ 22

ప్రజా అక్షరం ప్రతినిధి

వలిగొండ మండలంలోని దుప్పల్లి గ్రామంలో అఖిల భారత యువజన సమాఖ్య-AIYF వలిగొండ 4 వ మండల మహాసభల కరపత్రం ఆవిష్కరించిన సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ మాట్లాడుతూ మండల కేంద్రంలోని అనేకమైన గ్రామాలలో తాగునీటి సమస్యలతో ప్రజల తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వెంటనే అధికారులు సమస్యలను పరిష్కరించాలని అన్నారు. వలిగొండ నుండి తొర్రూరు వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులలో నాణ్యత నైపుణ్యత లేని విధంగా రోడ్డు పనులు జరుగుతున్నాయి .చాలా చోట్ల రోడ్డు బీటలు భారీ ఉన్నాయి, డ్రైనేజీ పూర్తిగా నీరు నిండి అనేక చోట్ల దుర్వాసన వస్తుంది. వర్షపు నీరు వెళ్లేచోట మోరీలు బీర్జీలు వెయ్యకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఫుట్ పాతులపై వేసిన పెంకులు ఊడిపోవడమే కాకుండ మనుషులు నడుచుకుంటూ వెళ్లినా కూడా అవి పగిలిపోతున్నాయి. ఇలా నాణ్యతలేని క్వాలిటీ లేని వస్తువులని నిర్మాణంలో వినియోగిస్తున్నారు. రోడ్డు పనులు జరుగుతున్న సందర్భంగా ఎలాంటి ప్రమాద సూచిక బోర్డులను పెట్టకుండా రోడ్డు పనులు చేస్తున్నారు వాహనదారులు తీవ్రమైన ఇబ్బందులు పడవలసి వస్తున్నది.



అనేక చోట్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. అయిన కాంట్రాక్టర్ ఏమాత్రం పట్టించుకోవడం లేదు. వెంటనే VDB కన్స్ట్రక్షన్ కంపెనీ పై అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సుద్దాల సాయికుమార్, సిపిఐ శాఖ కార్యదర్శి కట్ల యాదగిరి, ఏఐవైఎఫ్ నాయకులు మారోజు నరసిమాచారి, మెట్టు లక్ష్మీనారాయణ, మామిడికాయల నరేష్, రాపోలు పవన్, గుంటోజు నరసింహ చారి, మునుగోటి చంద్రం, నరేష్, రాము, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# జమిలి ఎలక్షన్ల తో దేశం మరింత అభివృద్ధి

తుర్కపల్లి మార్చ్ 22 ప్రజా అక్షరం న్యూస్

జెమిలి ఎలక్షన్ తో దేశం మరింత అభివృద్ధి పదంలో ముందుకు వెళుతుందని బీజెపి జిల్లా కార్యదర్శి వేముల నరేష్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో ఒకే దేశం ఒకే ఎన్నిక మండల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే దేశం ఒకే ఎన్నిక నిర్వహించాలని, దేశ ప్రధాని నరేంద్ర మోడీ సంకల్పంతో ఉన్నారని, ఇట్టి విషయమై దేశం మొత్తం చర్చ జరగాలని సమావేశాలను నిర్వహించాలని, ప్రతి బూత్ లో ఒక దేశం ఒకే ఎన్నిక పై అన్ని వర్గాల ప్రజలతో చర్చించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బానోతు శత్రు నాయక్, ఒకే దేశం ఒకే ఎన్నిక కన్వీనర్ ఆకుల సైదులు, కో కన్వీనర్ భీమారం కనకయ్య, జిల్లా అధికార ప్రతినిధి మేకల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రమేష్, మాజీ మండలాధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ, మండల ప్రధాన కార్యదర్శిలు జక్కుల వెంకటేష్, ఏడుముల ఆంజనేయులు ,బోళ్ళ నరసింహ యాదవ్, మేకల పాండు, ఆకుల భాస్కర్, శంకర్ నాయక్, కానుగంటి భాస్కర్ ,గుండెబోయిన మల్లయ్య, చాంద్ పాషా, శ్రీకాంత్ నాయక్, రమేష్ నాయక్, నాగరాజు, గోనె కృష్ణ, ఆకుల శ్రీను, జహంగీర్, భోగి కర్ శ్రీను, బచ్చలి గోపి, రాహుల శేఖర్, మోహన్ నాయక్ ,డొంకన ప్రభాకర్, నరేష్, నీలం మధు, పాల్గొన్నారు




# బడ్జెట్లో విద్యా రంగానికి తీవ్ర అన్యాయం : టీఆర్ఎస్

**టిఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు**

రాజపేట, మార్చి 22

(ప్రజా అక్షరం):-

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించకపోవడం అన్యాయం అని, విద్యా రంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు నిరసనగా శనివారం అసెంబ్లీ ముట్టడికి టీఆరెస్ పిలుపునివ్వగా రాజాపేట టీఆరెస్ సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, మండల యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్ ను ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడ్జెట్ లో విద్యా రంగానికి 7.57% నిధులను మాత్రమే కేటాయించడం సిగ్గుచేటు అని విమర్శించారు. గత బడ్జెట్ 2024 -25 లో విద్యా రంగానికి రూ.21389 వేల కోట్లు కేటాయిస్తే.. ఈ ఏడాది బడ్జెట్ 2025-26 లో 23,108 వేల కోట్లు కేటాయించిందని, దేశంలోని రాజస్థాన్,ఢిల్లీ, కేరళ లాంటి రాష్ట్రాలు విద్యపై రాష్ట్రాల బడ్జెట్ లో 20% శాతం పైగా ఖర్చు పెడుతుంటే మన రాష్ట్ర ప్రభుత్వం విద్యపై పెట్టే ఖర్చు 7% శాతం దాటలేకపోవడం దారుణం అని విమర్శించారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో విద్యా రంగానికి 15% నిధులు కేటాయిస్తామని మేనిఫెస్టోలో చేర్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆ విషయాన్ని విస్మరించిందని అన్నారు. ఉన్నత విద్యను బలోపేతం చేసేలా ప్రభుత్వం ఎటువంటి నిధులు కేటాయించకపోవడం దారుణం అని తెలిపారు. కాంగ్రెస్ విద్యార్థినిలకు ఉచిత స్కూటీలు ఇస్తామన్న గ్యారెంటీ ఏమైందని ప్రశ్నించారు. యూనివర్సిటీలో రీసెర్చ్ స్కాలర్స్ కి ప్రతినెల 10000 ఫెలోషిప్ ఇస్తామన్న హామీ ఏమైందని అన్నారు.విద్యారంగంలో సమూల మార్పులు తీసుకొస్తామని, అధిక నిధులు కేటాయించి విద్యారంగ అభివృద్ధి కి కృషి చేస్తామని అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ విద్యారంగంపై సవితితల్లి ప్రేమ చూపిస్తున్నది విమర్శించారు. గత సంవత్సర బడ్జెట్ లో కేవలం 7.3శి% నిధులే కేటాయించి వాటిని కూడా పూర్తిగా విడుదల చేయలేదని, చిన్న రాష్ట్రాలైన ఈశాన్య రాష్ట్రాల్లో సైతం వాటి బడ్జెట్లో 12-13% నిధులు విద్యా రంగానికి కేటాయిస్తుంటే మన రాష్ట్రంలో అరకొర నిధులు కేటాయించడం సిగ్గుచేటు అన్నారు.తెలంగాణ రాష్ట్రం లో 90% మంది విద్యార్థులు బీసీ, ఎ స్సీ, ఎస్. టి. బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులేనని, విద్యార్థులు స్కాలర్షిప్స్ మీద ఆధారపడి విద్యను అభ్యసిస్తున్నారన్నారు. ఇప్పటివరకు 8000 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చెయ్యకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వక అనేకమంది విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని అన్నారు. విద్యా రంగ సమస్యలు పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో టీఆరెస్ ఆధ్వర్యంలో విద్యార్థుల పక్షాన పోరాడుతామని వారు హెచ్చరించారు.




# రెండవ రోజు ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పరీక్షలు

తుర్కపల్లి మార్చి 22 ప్రజా అక్షరం న్యూస్

రెండవ రోజు పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు ఎంఈఓ మాలతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె వివరాలు తెలుపుతూ తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 177 మంది విద్యార్థులకు గాను, 177 మంది హాజరైనట్లు, రాంపూర్ తండాలోని మోడల్ స్కూల్లో 205 మంది విద్యార్థులకు 204 మంది విద్యార్థులు హాజరైనట్టు తెలిపారు. ఒక విద్యార్థి గైహాజరైనట్టు తెలిపారు

# నేడు రామ్ చరణ్ జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరంను విజయవంతం చేయండి

**రక్తదాన శిబిరం క్యాంపు ఆర్గనైజర్ డాక్టర్ మణికంఠ గౌడ్**

నారాయణపేట, మార్చి 22 (ప్రజా అక్షరం ప్రతినిధి):



మక్తల్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ఆవరణలో ఈనెల 23వ తారీకు ఆదివారం రోజు సినీ నటుడు గ్లోబస్టార్ హీరో రామ్ చరణ్ జన్మదిన సందర్భంగా అభిమాన సంఘం నాయకులు డాక్టర్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు మెగా రక్తదాన వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రక్తదాన శిబిరంలో 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వయస్సు కలిగి 45 కేజీల బరువు ఉన్న యువతీ,యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేయగలరని నారాయణపేట జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామ్ కిషన్ కోరారు. ఈ కార్యక్రమంలో మెగా అభిమానులతో పాటు అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ పెద్ద ఎత్తున రక్తదానం చేయాలని రామ్ కిషన్ కోరారు. మీరు ఇచ్చే ఒక రక్తం ముగ్గురు ప్రాణాలను కాపాడుతుందని ప్రభుత్వ హాస్పిటల్ లో రక్తహీనత,గర్భిణీ తల్లులకు అత్యవసర సమయంలో ఎంతో సహాయపడుతుందని ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని జిల్లా ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రామ్ కిషన్, క్యాంపు ఆర్గనైజర్ డాక్టర్ మణికంఠ గౌడ్ అన్నారు. మరిన్ని వివరాలకు 9866841185, 7093810825 ఈ ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు.

# అకాల వర్షం మిగిల్చిన శోకం.. అన్నదాతకు అపార నష్టం

**అత్యధికంగా తిర్మలాపూర్ గ్రామంలో మొక్కజొన్న నష్టం**

దౌల్తాబాద్ మార్చి 22(ప్రజా అక్షరం )

అకాల వర్షం అన్నదాతలకు అపార నష్టాన్నే మిగిల్చింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో భారీ వర్షం కురవడంతో దౌల్తాబాద్ మండలంలో 125 ఎకరాల మొక్క జొన్న 10 ఎకరాల వరి, 5 ఎకరాల పొద్దు తిరుగుడు పంటకు నష్టం వాటిల్లినట్లు వ్యవసాయశాఖ అధికారులు శనివారం ప్రాథమికంగా అంచనావేశారు. శుక్రవారం సాయంత్రం కురిసిన వడగళ్ల వానకు మొక్కజొన్నకు తీవ్ర నష్టం వాటిల్లింది. శనివారం వ్యవసాయశాఖ ఏవో సాయి కిరణ్,ఏఈవోలు క్షేత్రస్థాయిలో పరిశీలించి పంటనష్టాన్ని అంచనావేశారు. సోమవారం నుంచి గ్రామాలవారీగా పంటనష్టంవివరాలు సేకరిస్తామని వ్యవసాయశాఖ అధికారులు తెలిపారు.ఆరుగాలం కష్టించి పండించిన పంట కళ్లముందే నేలపాలుకావడంతో రైతులు లబోదిబోమంటున్నారు. అప్పులు చేసి పెట్టుబడి పెట్టిన తాము ఆ అప్పులు ఎలా తీర్చాలని ఆందోళన చెందుతున్నారు. ఎకరాకు రూ.50 వేలు పరిహారం ఇవ్వాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. అకాల వర్షం వల్ల నేలరాలిన వరి,నేలకొరిగిన మొక్కజొన్న పంటలను నష్టపోయిన గ్రామలలో వ్యవసాయ శాఖాధికారులు పర్యటన చేశారు.మహమ్మద్ షాపూర్,తిర్మలాపూర్, గాజుల పల్లి, సూరం పల్లి, గొడగుపల్లి, కోనాపూర్, ఇతర గ్రామాలలో క్షేత్రస్థాయిలో సందర్శించి ప్రభుత్వం పరిహారం అందించేల కృషి చేయాలని అయా గ్రామాల రైతులు విజ్ఞప్తి చేశారు. 33.3 శాతం నష్టంవాటిల్లితే



పరిగణనలోకి.. ఆకాలంగా కురిసిన వర్షాల వల్ల నేలరాలిన వరిధాన్యం, నేలకొరిగిన మొక్కజొన్న సుమారు 33.3 శాతం నష్టం వాటిల్లితే పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని శనివారం ఏఈఓలు తెలిపారు. ఏఓ అధేశానుసారం అయా క్లస్టర్ గ్రామాల్లో ఏఈఓలు వరిధాన్యం, మొక్కజొన్న పంటలను క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించనున్నట్టు ఏఈఓలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పడాల రాములు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బండారులాలు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పడాల మల్లేశం, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహాలు తొలగించకుండా చూస్తా

**:- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ,ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీ నారాయణ**

గోదావరిఖని మార్చి 22 (ప్రజా అక్షరం ప్రతినిధి):-

గోదావరిఖని పట్టణంలో భారతరత్న రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలను తొలగించకుండా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యేతో మాట్లాడుతానని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ హామీ ఇచ్చారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో, శనివారం ఎన్టిపిసి జ్యోతిభవన్ లో కలిసి రామగుండం అసెంబ్లీ నియోజకవర్గంలో అంబేద్కర్ విగ్రహాలు, దళిత వర్గాల పట్ల ప్రభుత్వ అధికారుల వ్యవహరిస్తున్న కుల వివక్ష కుట్రపూరిత విషయాలపై ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ దృష్టికి తీసుకువెళ్లారు.25 సంవత్సరాల క్రితం గోదావరిఖని కూరగాయల మార్కెట్ సమీపాన ఏర్పాటుచేసిన తొలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించిన మున్సిపల్ కమిషనర్ అధికారులపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు మాట్లాడుతూ రామగుండం అసెంబ్లీ నియోజకవర్గంలో అంబేద్కర్ విగ్రహాల కూల్చివేతలు తొలగింపు విషయంలో జిల్లా కలెక్టర్ కొయ శ్రీహర్ష, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ తో మాట్లాడి విగ్రహాలు తొలగించకుండా చూస్తానని హామీ ఇచ్చారు.కమిషన్ సభ్యుని కలిసిన వారిలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు,జాతీయ కార్యదర్శి కొంకటి, లక్ష్మణ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్,మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్ తదితరులు ఉన్నారు.



# గంజాయి సప్లై చేస్తున్న ముఠా అరెస్ట్ :

చిట్యాల, మార్చి 22

(ప్రజా అక్షరం ప్రతినిధి):

అక్రమంగా గంజాయిని విక్రయిస్తున్న విక్రయిదారులను చిట్యాల పట్టణ కేంద్రంలో అరెస్టు చేసి వారి నుండి 1 1/2 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు నల్గొండ డిఎస్పి. కె శివరాం రెడ్డి తెలిపారు. శనివారం చిట్యాల పట్టణ కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఫతేపూర్ జిల్లా, కాగా మండలానికి చెందిన కమలేష్ పాల్ మరియు అదే ప్రాంతానికి చెందిన నిర్భయ సింగ్ లు బ్రతుకుతెరువు కోసం యాదాద్రి భువనగిరి జిల్లాలోని రామన్నపేట మండలకేంద్రంలో గత కొంతకాలంగా నివాసం ఉంటూ ఇరువురు ఐస్ క్రీమ్ విక్రయించే వ్యాపారం చేస్తూ ప్రతిరోజు ఐస్ క్రీమ్ బండి పై తిరుగుతూ ఐస్ క్రీమ్ లను విక్రయించేవారు. వచ్చే సంపాదన సరిపోకపోవడంతో జల్సాలకు అలవాటు పడి అడ్డదారిలో డబ్బు సంపాదించాలని ఆశతో గంజాయి విక్రయానికి పూనుకున్నారు. ఈ క్రమంలో ఉత్తరప్రదేశ్ కు చెందిన పంకజ్ నుండి 37,500 విలువగల కేజీన్నర గంజాయిని కొనుగోలు చేసి అట్టి గంజాయిని చిట్యాల గ్రామ శివారులోని పంజాబీ ధాబా దగ్గరలో గంజాయి సేవించే విద్యార్థులకు, కంపెనీలలో పని చేసే కూలీలకు, లారీ డ్రైవర్లకు విక్రయించేవారు. శనివారం ఉదయం 8 గంటలకు నమ్మదగిన సమాచారం మేరకు చిట్యాల ఎస్ఐ ఎన్. ధర్మ ఆధ్వర్యంలో పోలీసులు పంజాబీ దాబా వద్ద తనిఖీ నిర్వహిస్తుండగా అనుమానస్పదంగా వీరు కనబడడంతో వీరిని విచారించగా తాము డబ్బు సంపాదించే దుర్బుద్ధితో గంజాయి వ్యాపారం చేస్తున్నట్లు ఒప్పుకున్నారని తెలిపారు. తాము విక్రయించిన గంజాయిని




చిన్నచిన్న ప్యాకెట్లలో ప్యాక్ చేసి విద్యార్థులకు, లారీ డ్రైవర్లకు, కంపెనీ కార్మికులకు విక్రయిస్తున్నట్లు వారు తెలిపారన్నారు. వీర్ని అరెస్ట్ చేసి కేజీన్నర గంజాయిని, ఒక టీవీఎస్ బైక్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మాదకద్రవ్య వినియోగంపై ఉక్కు పాదం మోపాలనే కృత నిశ్చయంతో జిల్లా ఎస్పీ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశాడని, గంజాయి మాదకద్రవ్యాల విక్రయాల గురించి గానీ, సేవించే వ్యక్తుల గురించి గానీ సమాచారం తెలిసిన వెంటనే డయల్ 100 కు లేదా 8712670266 నెంబర్కు సమాచారం ఇవ్వాల్సిందిగా తెలిపారు..

# అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాంలి సుద్దాల సాయికుమార్

**వలిగొండ మార్చ్ 22 ప్రజా అక్షరం ప్రతినిధి**



ఎలాంటి పిలుపులు లేకున్నా కూడా తెల్లవారుజామున ఏఐవైఎఫ్ నేతలను అరెస్టు చేయడం హేమమైన చర్య అని వలిగొండ మండల ఏఐవైఎఫ్ ప్రధాన కార్యదర్శి సుద్దాల సాయికుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంతో సానుభూతిగా ఉన్నా కూడా ఏఐవైఎఫ్ నాయకులను అరెస్టు చేయడం ఏమిటంటే ఆవేదన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వాల మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం అదే మాదిరిగా అక్రమ అరెస్టు చేయటం ఏమిటని ప్రశ్నించారు. ప్రశ్నించే గొంతులను అణిచివేసే ధోరణిలను అవలంబించడం మానుకోవాలని ప్రజా పాలనపై దృష్టి సారించి ప్రజా సమస్యలు తీర్చాలని అన్నారు.

# కోతుల దాడిలో మహిళకు గాయాలు

**వలిగొండ మార్చ్ 22 ప్రజా అక్షరం ప్రతినిధి**



మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం గ్రామంలో శనివారం ఉదయం సుమారుగా 9 గంటల సమయంలో కునపురి బాలమ్మ అనే మహిళ ఇంట్లో తన పనులు చేస్తుండగా కోతులు దాడి చేసి విపరీతంగా కరవడం జరిగింది. వెంటనే ఆమెను చికిత్స కోసం వలిగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా ప్రాథమిక చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం భువనగిరి ఏరియా ఆసుపత్రికి 108 వాహనంలో తరలించడం జరిగింది. గ్రామంలో ఎన్నిసార్లు చెప్పినా గ్రామపంచాయతీ సెక్రటరీ పట్టించుకోవడంలేదని బాధితులు పేర్కొన్నారు.

# పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి

## పరీక్ష నిర్వహించిన, పరిసరాల పట్ల సంతృప్తి

**రాజాపేట, మార్చి 22 (ప్రజా అక్షరం):-**

ఎస్ఎస్సి పరీక్ష ల్లో భాగంగా శనివారం జరిగిన హిందీ పరీక్షకు రఘునాథపురం పరీక్షా కేంద్రాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. పరీక్ష సెంటర్ లోని అన్ని గదులను పరిశీలించి ప్రహరీ గోడ, గేటును పరిశీలించి నిర్వహణ పట్ల సంతృప్తి చెంది పరీక్షల చీఫ్ సూపర్డెంట్ జి కోటిరెడ్డి, డిపార్ట్మెంట్ ఆఫీసర్ జె. ప్రభాకర్ లను అభినందించారు. పలు సూచనలు ఇచ్చారు. సిడబ్ల్యూఎస్ఎన్ ఇద్దరు విద్యార్థులు జాల గ్రామానికి చెందిన పాముకుంట ఉన్నత పాఠశాల విద్యార్థిని గంధమల్ల అనన్య, రాజపేట ఉన్నత పాఠశాల విద్యార్థి రాము హిందీ సబ్జెక్టును ఎంపిక చేసుకొని గైర్హాజరయ్యారని మండల విద్యాధికారి చందా రమేష్ అడిషనల్ కలెక్టర్ కు తెలిపారు. మరో ఇద్దరూ విద్యార్థినిలు తెలుగు, హిందీ పరీక్షలకు గైర్హాజరయ్యారని అందులో ఒకరు చనిపోగా మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు చెప్పారు.




# బాధితుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

**రాజాపేట, మార్చి 22(ప్రజా అక్షరం):-**

ఇటీవల ప్రమాదానికి గురై హైదరాబాద్ లోని మెడిసిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న టిఆర్ఎస్వి యువ నాయకుడు మోత్కూపల్లి బాలకృష్ణ ను మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పరామర్శించి మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్ కి సూచించారు. పరామర్శించిన వారిలోరాష్ట్ర విద్యార్థి విభాగం నాయకులు తుంగ బాలు, మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, సందిల భాస్కర్ గౌడ్, పల్లె సంతోష్ గౌడ్, మన్నె ప్రభాకర్ వరిమడ్ల బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# సామాన్యులకు ఉపయోగం లేని బడ్జెట్ : బిజెపి రాష్ట్ర నాయకులు నీరటి చంద్రమోహన్

**రాజపేట,మార్చి 22(ప్రజా అక్షరం):-**



సామాన్యులకు ఉపయోగం లేని బడ్జెట్ గా ఉన్నదని బిజెపి రాష్ట్ర నాయకుడు నీరటి చంద్రమోహన్ అన్నారు. శనివారం రాజపేటలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఆరు గ్యారెంటీలు 66 పథకాలు 420 హామీలతో కాలయాపన చేస్తున్నారని, అసెంబ్లీలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ అబద్ధాల వర్షం కురిపించారనీ ప్రజలకు న్యాయం చేసేలాగా బడ్జెట్ లేదని నీరటి చంద్రమోహన్ అన్నారు. నిరుద్యోగ అభివృద్ధి చేస్తానని నిరుద్యోగులను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని, రైతులను కూడా నట్టేట్లో ముంచిన ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు. మహిళలకు 2500 ఇస్తానని చెప్పి మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓట్లు వేస్తే అరిచేతి లో వైకుంఠం చూపించారన్నారు. కమ్యూనిస్టు పార్టీలు కాంగ్రెస్ పైన మొసలి కన్నీరు కారుస్తూ ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వగానే రైతులను మర్చిపోయిన ఘనత కమ్యూనిస్టు పార్టీదని విమర్శించారు. పదే పదే ఊకదంపుడు ఉపన్యాసలే గాని రైతులకు న్యాయం చేయలేని పార్టీలు ఇవేనా అని అన్నారు.

# రామకోటి ఆధ్వర్యంలో కోటి తలంబ్రాల దీక్ష కార్యక్రమం

## మొదసారిగా పాల్గొన్న బంగ్లావేంకటాపూర్ గ్రామస్తులు

## సేవే మహాభాగ్యం అన్న రామకోటి రామరాజు

**గజ్వేల్ మార్చి 22**

**(ప్రజా అక్షరం స్టేట్ బ్యూరో):-**

ముచ్చటగా మొయిడోసారి భద్రాచల సీతారాముల కల్యానానికి తెలంగాణ రాష్ట్రం నుండి 250కిలోల గోటి తలంబ్రాలు అందించాలనే సంకల్ప దీక్షతో ప్రతి భక్తునిచే గ్రామ, గ్రామాన శ్రీకారం చుట్టింది గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సంస్థ. అందులో భాగంగా శనివారం నాడు గజ్వేల్ మండలం బంగ్లావేంకటాపూర్ గ్రామంలోని హనుమాన్ దేవాలయం వద్దకు భక్తులు పెద్ద ఎత్తున చేరుకొని గోటితో వడ్లను ఓలిచారు. సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు వారిచే రామనామ స్మరణ చేయించి రామనామం గురించి, భద్రాచల గోటి తలంబ్రాల యొక్క పవిత్రత గురించి జెలియజేశారు. భక్తులందరు వడ్లను ఓలిచి అక్కడే రామకోటి రామరాజుకు అందజేశారు. అనంతరం భక్తులు మాట్లాడుతూ మెదటి సారిగా మా గ్రామానికి గోటి తలంబ్రాలు రావడం చాలా ఆనందంగా ఉందని ప్రతి సంవత్సరం ఇలాంటి అవకాశం కల్పించాలని భక్తులు రామకోటి రామరాజును కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ హనుమాన్ సేవకుడు బాకీ నర్సింలు, తాజా మాజీ సర్పంచ్ పాశం



బాపురెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు వర్కటం వెంకటేశం,పంజాల రవిందర్ గౌడ్,వడ్ల నాగరాజు, పంజాల సత్యగౌడ్,జోగన్నగారి వెంకట్ రెడ్డి, బాకీ మహేశ్,పాశం మైపాల్ రెడ్డి,సుంకే స్వామి,సుంకె మైపాల్ ,సన్వేష్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి, పంజాల మహేందర్ గౌడ్,భక్తులు జాల రాజు,సురేందర్ రెడ్డి,దామోదర్ రెడ్డి, జాల మధు,గొల్ల దినేష్,కొంటేమైన శ్రీనివాస్ ,వర్కటం చంద్రయ్య,పాల్గొన్నారు.

# పేదలు నిర్మించుకున్న ఇండ్లకు ఇంటి పట్టాలు ఇవ్వాలి

## :- సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు వేల్పుల కుమారస్వామి

**గోదావరిఖని మార్చి 22**

**(ప్రజా అక్షరం ప్రతినిధి):-**

శనివారం సిపిఎం ఆధ్వర్యంలో రామగుండం మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం ఇన్చార్జి కమీషనర్ అరుణ శ్రీ కి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వేల్పుల కుమారస్వామి మాట్లాడుతూ ఇండ్లు లేని పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 2023 వ సంవత్సరంలో భూ పోరాటం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా 3వ డివిజన్ జంగాలపల్లి లోని డబుల్ బెడ్ రూంల ముందు ఉన్న ప్రభుత్వ స్థలంలో 60 మంది పేదలు ఇండ్లు కట్టుకుని నివసిస్తున్నారు.వారికి ఇంటి నెంబర్లు లేకపోవడంతో కరెంట్, మంచినీరు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అధికారంలోకి రాకముందు, వచ్చిన తర్వాత ప్రభుత్వ స్థలాల్లో ఇండ్లు కట్టుకున్న పేదలకు ఇంటి పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారు.కానీ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిపోతున్నా ఆ హామీనీ అమలు చేయడం లేదని అన్నారు.ఇప్పటికైన ప్రభుత్వం వెంటనే స్పందించి ఇంటి నెంబర్లు, ఇంటి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వేసవి కాలం ప్రారంభం అయిన సందర్భంగా నీటి సమస్యతో ఇబ్బందిగా ఉందని,ఈ సమస్య పరిష్కారానికి మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి వాటర్ ట్యాంక్ ల ద్వారా మంచి నీరు తెప్పించాలని విజ్ఞప్తి చేశారు.అదే విధంగా రోడ్లు, డ్రైనేజీ తదితర మౌలిక




సదుపాయాలు కల్పించేందుకు కృషి చేయాలని అన్నారు.లేని పక్షంలో భవిష్యత్తులో మరిన్ని ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం సుందరయ్య విజ్ఞాన కేంద్రం కమిటీ సభ్యులు మండల రాజయ్య, మేకల దీప, బి.మహేశ్వరి, టి.సుజాత, ఎన్.బాలకృష్ణ లతోపాటు కాలనీ వాసులు ఉషాశ్రీ, రాజ్యలక్ష్మి,మంజుల,రామ,రజియా సుల్తానా,వాసవి, భాగ్యలక్ష్మి,సుగుణ, శంకరమ్మ,ఇంద్ర, వాణి,లక్ష్మీ, రాము తదితరులు పాల్గొన్నారు.

# మేము ప్రాజెక్ట్ లు నిర్మించామ..

## మీరు కనీసం ఉప కాలువలు నిర్మించరా..,?

- నీరున్నా వినియోగించుకోలేని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం.
- ఉప కాలువలు నిర్మించి సాగునీరు అందించాలి.
- రద్దు చేసిన దుబ్బాక మున్సిపాలిటీ నిధులు విడుదల చేయాలి.
- అసెంబ్లీ లో గళమెత్తిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి.

**సిద్దిపేట జిల్లా బ్యూరో మార్చి 22(ప్రజా అక్షరం )**

కెసిఆర్ హయాంలో ప్రాజెక్ట్ లు నిర్మించామని, కాంగ్రెస్ హయాంలో కనీసం ఉప కాలువలు అయినా నిర్మించి రైతులను ఆదుకోవాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అసెంబ్లీ లో దుబ్బాక నియోజకవర్గ రైతాంగం పక్షాన గళ మెత్తారు.. అసెంబ్లీ లో శనివారం ఆయన మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గం కు మల్లన్న సాగర్, కొండపోచమ్మ ప్రాజెక్ట్ ల ద్వారా రామాయంపేట కాలువ, శంకరం పేట కాలువ, ఉప్పర్ పల్లి కాలువ, సిద్దిపేట కాలువ లా ద్వారా 10, 11, 12, 13 ప్యాకేజీ ల ద్వారా సాగునీటి సౌకర్యం ఉందన్నారు.. తమ ప్రభుత్వ హాయంలో ఈ ప్రాజెక్ట్ లకు సంబంధించి ప్రధాన కాలువలు పూర్తి చేయడం జరిగిందన్నారు.. ఉప కాలువలు పూర్తి కాకపోవడంతో పక్కన నీళ్లున్నా వినియోగించుకోలేని పరిస్థితి నెలకొందన్నారు.. దుబ్బాక నియోజకవర్గం లో ప్రధాన కాలువలు, ఉప కాలువల నిర్మాణం కోసం రెవిన్యూ, నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించాలని ఎన్నో సార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా స్పందించి రైతులకు న్యాయం చేయాలని కోరారు..దుబ్బాక మండలంలోని అచ్చుమాయపల్లి, పోతారం రైతులు తామే స్వయంగా ప్రోక్లేయినర్ తో కాలువలు తవ్వుకుంటున్నా మెగా ఏజెన్సీ వారు కనీసం సహకారం అందిస్తలేరని ఆందోళన వ్యక్తం చేశారు.. ఉప కాలువలు పూర్తి అవుతేనే నియోజకవర్గంలో 1.20 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు..గతంలో ఎన్ని కాలువలకు భూసేకరణ చేశారు..ఎన్ని కాలువల నిర్మాణం చేపట్టారు.. కొత్తగా చేపట్టాల్సిన కాలువల నిర్మాణం గురించి చర్యలు చేపట్టాలన్నారు .. పాత రేట్ల కు రైతులు ఒప్పుకోవడం లేదని, .. కాలువలకు సంబంధించిన భూసేకరణపై పూర్తిస్థాయిలో పూర్తి చేయాలన్నారు. భూసేకరణ ప్రారంభం కాగానే, కాలువల త్రవ్వకాలు మొదలు పెట్టాలన్నారు..ఉప కాలువలు పూర్తి చేసి నీటిని అంధించినప్పుడే పూర్తి స్థాయిలో న్యాయం చేసినట్లు అవుతుందన్నారు. తమ ప్రభుత్వ హయాంలో దుబ్బాక మున్సిపాలిటీలో వెజ్, నాన్ వెజ్ మార్కెట్, టౌన్ హాల్, రోడ్ల నిర్మాణం కోసం రూ. 20 కోట్లు మంజూరి చేయడం జరిగిందని, ప్రొసీడింగ్ లు కూడా వొచ్చిన తర్వాత నోటి కాడ బుక్క ఎత్త కొట్టినట్లు కాంగ్రెస్ నిధులు రద్దు చేశారని, తిరిగి నిధులు కేటాయించాలని కోరారు. .నియోజకవర్గం



లో విద్యుత్ సమస్య లతో రైతుల ప్రాణాలు పోతున్నాయని, అవసరం అయిన చోట విద్యుత్ స్తంబాలు, ట్రాన్స్ ఫార్మర్ ల కోసం అధికారుల దృష్టికి తీసుకెళ్తే మెటీరియల్ లేదని చెప్తున్నారని, రైతులకు సరిపడా ఏర్పాట్లు చేయాలని ఆయన కోరారు..

# అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన ఈసీఐఎల్ లో జీవీఎస్ గ్రాండ్ ఓయో హోటల్ ను సీజ్ చేసి, క్రిమినల్ కేసు నమోదు చేయాలి

## మైనర్లను ఓయో హోటల్ కు అనుమతించడం సిగ్గు చేటు

## రాష్ట్ర ప్రభుత్వం ఓయో హోటళ్లపై ఉక్కుపాదం మోపాలి

## ఏఐవైఎఫ్,ఎన్ఎఫ్ఐడబ్ల్యూ డిమాండ్

**మల్కాజిగిరి బీమార్చి 22**

**ప్రజా అక్షరం న్యూస్**

మైనర్లను నిబంధనలకు విరుద్ధంగా ఓయో హోటల్ కు అనుమతించి అసాంఘిక కార్యకలాపాలకు ప్రేరేపిస్తున్న ఈసీఐఎల్, కమాలనగర్ లోని జీవీఎస్ గ్రాండ్ ఓయో హోటల్ ను సీజ్ చేసి, యాజమాన్యం పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో హోటల్ ముందు ధర్నా శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా హోటళ్లలోకి మైనర్ లను అనుమతించొద్దని ఉన్న, ఆ నిబంధనలను ఉల్లంగిస్తూ జీవీఎస్ గ్రాండ్ హోటల్ యాజమాన్యం కాసులకు కక్కుర్తి పడి మైనర్ లను అనుమతించిందని వారు ఆరోపించారు. ఈ కారణంగానే గత రెండు రోజుల క్రితం సదరు హోటల్ లో ఇద్దరు మైనర్లను అనుమతించడం, వారిపై లైంగిక వేధింపులు జరగడం, తల్లిదండ్రుల ఫిర్యాదుతో పోలీసులు వారిని రెస్క్యూ చేశారన్నారు. లైంగిక దాడికి పాల్పడిన వారిని అరెస్ట్ చేసి రిమాండ్ క తరలించారన్నారు. అదే విధంగా ఓయో హోటళ్లలో అసాంఘిక కార్యకలాపాలు యథేచ్ఛగా జరుగుతున్నా, అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఈ విషయం పై స్పందించి, తగు కఠిన చర్యలకు అదేశించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మరియు హైదరాబాద్ వ్యాప్తంగా ఓయో హోటళ్ల పేరిట విచ్చలవిడిగా రెసిడెన్షియల్ ప్రజా జనావాసాల మధ్య పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని, వీటికి జిహెచ్ఎంసి యంత్రాంగం ఏమి అనుమతులు ఇస్తుందో స్పష్టం చేయాలని వారు డిమాండ్ చేశారు. విద్యాసంస్థల చుట్టు పక్కల ఉన్న ఓయో హోటళ్లను మూసివేయాలని వారు డిమాండ్ చేశారు.మహిళలు, విద్యార్థినులకు పూర్తి భద్రత కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉన్నదని వారు అన్నారు. ప్రజా శ్రేయస్సు కోరుకునే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి తక్షణమే ఓయో హోటల్స్ లో జరుగుతున్న అన్ని రకాల కార్యకలాపాలపై దృష్టి సారించి, ముమ్మర విస్తృత తనికీలు చేపట్టాలని, లేకుంటే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలకు పిలుపునిస్తామని వారు హెచ్చరించారు.ఈ




కార్యక్రమంలో భారత జాతీయ మహిళా సమాఖ్య ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షురాలు రజినీ, ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి గిరి బాబు, ఉపాధ్యక్షుడు శేఖర్, రవి, కుమార్, సోహైల్, ఏఐఎస్ఎఫ్ నేతలు సతీష్ కుమార్, మహేష్,ప్రదీప్ పాల్గొన్నారు.

# ఆస్తి పన్ను పరిష్కార వేదిక

### ఆస్తి పన్ను చెల్లింపుదారులకు విజ్ఞప్తి.

**మల్కాజిగిరి బీమార్చి 22**

**ప్రజా అక్షరం న్యూస్**

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో ఆస్తి పన్ను అధికారులతో జీ రాజు ఉప కమీషనర్ శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించటం జరిగినది. ఇందులో భాగంగా. ఆస్తి పన్ను చెల్లించుటకు ఇదే చివరి గొప్ప అవకాశం : - మల్కాజిగిరి సర్కిల్ ప్రజలకి తెలియజేయునది ఏమనగా తెలంగాణ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ జీవో నెంబర్ 109 తేదీ 07.03.2025, ద్వారా ఆస్తిపన్ను పై 90% పేరుకుపోయిన బకాయి వడ్డీని మాఫీ చేయడానికి "వన్ టైమ్ స్కీమ్" ఓ టి ఎస్ ప్రతిపాదించారు, పన్ను చెల్లింపుదారులు 2024-25 సంవత్సరం వరకు అపరాధ రుసుము 90% మాఫీ తో కేవలం 10% శాతం అపరాధ రుసుము మాత్రమే చెల్లించేందుకు చివరి గొప్ప అవకాశం కల్పించడం అయినది. కావున ఆస్తి పన్ను చెల్లించుటకు వారిని ప్రోత్సహించడానికి వన్ టైమ్ స్కీమ్ ఓ టి ఎస్ క్రింద వారికి బకాయి ఉన్న వారికి 90% అపరాధ రుసుము మాఫీచేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయడం అయినది. కావున ఇట్టి చివరి గొప్ప అవకాశంని పట్టణ గృహ మరియు వాణిజ్య వినియోగదారులు అందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేయడం అయినది. ఇప్పటివరకు 2024 25 సం. గాను మొత్తం 40.47 కోట్ల రూపాయలు వసూలు చెయ్యటం జరిగినది మరియూ 9.80 కోట్లు రూపాయలు వసూలు కావలసి ఉన్నదీ బకాయీ




వున్నా ఆస్తిపన్ను చెల్లింపుదారులకు వారె0ట్లు జారి చేస్తూ చట్టప్రకారం పన్నులు వసూలు చేయుట జరుగుతున్నధీ, కావున పెద్ద పెద్ద సంస్థలు, సినిమా హాల్స్, హొటల్స్ మరియు ఫంక్షన్ హాల్ యజమానులు ఆస్తి పన్నుమరియు వ్యాపార లైసెన్సు ఫీజులు చెలించవలసినదిగా ఉప కమీషనర్ జి రాజు విజ్ఞప్తి చేయుట జరిగినది. మార్చి నెలాఖరు వరకు పన్ను చెల్లింపులకు ప్రత్యేకమైన కౌంటర్లు ఏర్పాటు చేయటం జరిగినది. సకాలంలో పన్నులు చెల్లించి, సర్కిల్ అభివృధికి తోడ్పడవలసిందిగా కోరారు.

# ఫీజ్ రియింబర్స్ మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలి...

### చాలా యాజమాన్యాలు దీనావస్థలో ఉన్నాయి...!
### బకాయిలు చెల్లిస్తే వ్యవస్థ మొత్తం డస్ట్ పట్టకుండా ఉంటుంది...!!
### అసెంబ్లీలో గళమెత్తిన ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి...!!!

**జనగామ, మార్చి 22**

**(ప్రజా అక్షరం జిల్లా ప్రతినిధి):-**

రాష్ట్రంలో అత్యంత పేదవారి కోసం ప్రొఫెషనల్ కోర్స్ మెడికల్ ఫార్మసీ, ఎంబీఏ... తదితర కోర్సుల కోసం మొట్ట మొదటిసారిగా డబ్బులు లేకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీలం దరికి... చదువుకోవడానికి అప్పటి సీఎం రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టారు.2014లో ప్రభుత్వం మారినప్పుడు రూ.1508కోట్ల బాకీ ఉంది. ఆనాడు అధికారులు చెప్పిన కూడా అప్పటి ప్రభుత్వం మేం కట్టమని చెప్పారు. కానీ ఆనాటి సీఎం ఇది కరెక్ట్ కాదు. ప్రభుత్వాలు కొనసాగుతూనే ఉంటాయి. పేదవాళ్ల అందరికి తప్పనిసరిగా రూ.1508కోట్ల73లక్షలు ఉంటే ఆనాడు ఇచ్చారు. అప్పటి నుంచి 2014నుంచి 2023వరకు ప్రతి సంవ త్సరం రూ.2300 నుంచి రూ.2500కోట్లు ఖర్చు అవుతుంది. ఇందులో ఏంటిఎఫ్, ఆర్టిఎఫ్ ఉంటాయి. ముందుగా స్టూడెంట్ కి సంబందించిన మైంటెనెస్ ఫిజ్ డైరెక్ట్ వేస్తారు. విద్యార్థుల రియింబర్స్ మెంట్ మొత్తం కూడా మేనేజ్మెంట్ అకౌంట్లోకి వేస్తారు. ఏంటిఎఫ్ ఇచ్చిన తరువాత ఆర్టిఎఫ్ ఇవ్వాలని నిర్ణయం తీసుకోని ఇవ్వడం జరిగింది. ప్రభుత్వాలు ఉన్నప్పుడు విద్యాశాఖ మంత్రి, సంబంధి త శాఖల వద్ద 2014నుంచి 2024వరకు అనేకసార్లు సమావేశాలు ఏర్పాటు చేసిన సమయంలో ప్రతి సంవ త్సరం బకాయిలు పెండింగ్ ఉన్నప్పుడు కొద్దీ కొద్దిగా క్లియర్ చేయాలనీ నిర్ణయం తీసుకున్నారు. 9సం.రాల్లో రూ.18వేల 500కోట్లు ఇవ్వడం జరిగింది.ఈ కొత్తగా వచ్చిన ప్రభుత్వంలో చాలా వరకు బకా యిలు ఉన్నాయి. 15నెలల్లోనే రూ.8వేల కోట్ల బకాయిలు అయ్యాయి. ఈ రాష్ట్రంలో ఈనాడు అనేక




మంది నిరుద్యోగులు జూనియర్, డిగ్రీ కాలేజీ లు స్థాపితం చేసుకున్నారు. ఇందులో చాలా యాజమాన్యాలు కిరాయి తీసుకోని నడిపిస్తున్నారు. ఎలక్ట్రాసిటీ బిల్లు, కిరాయిలు కట్టలేక పోతున్నారు. విద్యార్థులకు సంబందించిన ఇన్ఫ స్ట్రక్చర్ ఫీజ్ కట్టలేక పోతున్నారు.. ఈ ప్రభుత్వం బకాయిలను దఫా దాఫాలుగా వెంటనే ఇవ్వాలని కోరుతున్నాం. ఇలాగే కొనసాగితే గ్రామీణ ప్రాంతాల్లో ఉండే కాలేజీలు ఈ సంవత్సరమే మూయ పడతాయి.యాజమాన్యాలందరూ ఉద్యోగాలు కల్పిస్తూ ఇవాళ తెలంగాణలో అనేక కాలేజీలను స్థాపించారు. వాళ్ళు ఎవరికి పోటీ కాదు.ఈనాడు చాలా యాజమాన్యాలు దినావస్థలో ఉన్నాయి. దయచేసి రూ. 8వేల కొట్ల బకాయిలను ముందుగా గ్రీన్ ఛానెల్ పెట్టి ఇవ్వన్నీ క్లోజ్ చేస్తేనే విద్యార్థులకు న్యాయం జరుగుతుంది. కాబట్టి ఈ వ్యవస్థ మొత్తం డస్ట్ పట్టుకుండా ఉంటుంద ని తమరి ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

# ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా కొనసాగాలి...!

### రైతులు ఏ దశలోనూ ఇబ్బందులు పడకూడదు...!!
### ట్రాకింగ్ సిస్టం ఉండాలి...!!!
### సన్నాహక సమావేశంలో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!!!

**జనగామ,మార్చి 22**

**(ప్రజా అక్షరం జిల్లా ప్రతినిధి):-**

రబీ సీజన్ 2024. 25కి సంబందించి ధాన్యం కొనుగోలు పైన శనివారం కలెక్టరెట్ లోని కాన్ఫెరెన్స్ హల్ లో వివిధ శాఖలకు చెందిన అధికారులతో, అదనపు కలెక్టర్ ( రెవెన్యూ ) రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ రబీ 2024.25 సంవత్సరం కి సంబందించి రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే ప్రక్రియ సజావుగా కొనసాగేలా సంబంధిత అధికారులు, కేంద్రాల నిర్వాహకులు అంకితభావంతో కృషి చేయాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. రైతులు ఎక్కడ కూడా ఏ దశలోనూ ఇబ్బందులు తలెత్తకుండా నిర్దిష్ట ప్రణాళికతో ముందుకెళ్లాలని అన్నారు. గతం లో ఎలాంటి ఇబ్బందులు రాలేదని.. ఈసారి కూడా అలాగే సాఫిగా ధాన్యం కొనుగోలు జరగాలన్నారు. జిల్లాలో వరి కొనుగోలు కేంద్రాలను రైతులకు అందుబాటులో ఉంచేలా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. మొత్తం 3,75,453 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అంచనా వేయగా, అందులో 2,35,954 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కి లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇందులో 62013 మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం, దొడ్డు రకం 1,73,941 మెట్రిక్ టన్నులు సేకరించాలని అంచనా వేశామన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఈసారి జిల్లాలో 300 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, వీటిలో సన్న ధాన్యం సేకరణ కోసం 119 కేంద్రాలు, దొడ్డు ధాన్యం సేకరణకు 181 కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉంటాయని కలెక్టర్ వివరించారు. సహకార సంఘాల ఆధ్వర్యంలో 134కేంద్రాలు, ఐకెపి 164, డీసీఎంఎస్ ద్వారా 2, మొత్తం 300కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రైతులు నాణ్యతా ప్రమాణాలకు లోబడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, ప్రభుత్వం ప్రకటించిన మేరు పూర్తిస్థాయిలో మద్దతు ధర పొందేలా క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం 'ఏ' గ్రేడ్ రకానికి క్వింటాలుకు రూ. 2320, సాధారణ రకానికి రూ. 2300 ధర చెల్లించడం జరుగుతుందన్నారు. మద్దతు ధరతో పాటు సన్నాలకు క్వింటాకు రూ.500 బోనస్ చెల్లించడం జరుగుతుందన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలోనూ రైతులకు అవసరమైన అన్నిమౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పంట విక్రయ విషయంలో రైతులు ఇబ్బందులకు గురికాకుండా, పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు. ధాన్యం కేంద్రాలకు వచ్చినప్పటి నుండి కొనుగోలు ప్రక్రియ అయిపోయి మిల్లులకి పోయేంత వరకు ప్రతి కొనుగోలు నిర్వాహకులు ట్రాకింగ్ సిస్టం ను మెయింటైన్ చేయాలన్నారు. సన్నరకం, దొడ్డురకం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఒకే దగ్గర కాకుండా కాస్త దూరం లో పెట్టుకొని ధాన్యం కలవకుండా చూడాలన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా కేంద్రాల వద్ద తగిన నీడ, నీటి వసతి కల్పించాలన్నారు. సరిపడా సంఖ్యలో తేమ కొలిచే యంత్రాలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. రైతులకు నష్టం వాటిల్లకుండా తూకం, తరుగు వంటి అంశాల్లో జాగ్రత్తగా ఉండాలని, ధాన్యం సేకరణ ముగిసేంత వరకు పకడ్బందీ పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చే రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తి స్థాయి మద్దతు ధర అందేలా చూడాల్సిన గురుతర బాధ్యత అధికారులపై ఉందన్నారు. రైతుల నుండి ధాన్యం సేకరించిన వెంటనే టాబ్ ఎంట్రీలు జరపాలని, తద్వారా వారికి త్వరితగతిన చెల్లింపులు జరిగేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. సంబంధిత శాఖల అధికారులందరూ సమిష్టిగా, సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం సేకరణ ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. ఎఫ్.ఏ.క్యూ ప్రమాణాలకు లోబడి బాగా ఆరబెట్టి, శుభ్రపర్చిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా క్షేత్ర స్థాయిలో రైతులను చైతన్యపరచాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రైతుల నుండి ఏ చిన్న ఫిర్యాదు సైతం రాకుండా






చూసుకోవాలని, ధాన్యం సేకరణలో క్షేత్రస్థాయి అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. ముఖ్యంగా ధాన్యం రవాణాకు సరిపడా సంఖ్యలో వాహనాలను సమకూర్చుకోవాలని, ధాన్యం ఎగుమతు, దిగుమతులు వెంటవెంట జరిగేలా అవసరమైన సంఖ్యలో హమాలీలు ఏర్పాటు చేసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిలువ చేసేందుకు తగిన ప్రదేశాలను గుర్తించాలని సూచించారు. అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, బాగా ఆరబెట్టిన, శుభ్రపర్చిన ధాన్యం మిల్లులకు పంపాలని అన్నారు. నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణకు అవసరమైన గన్నీ బ్యాగులను అన్ని కేంద్రాలకు సమకూరుస్తామని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని వెంటదవెంట రైస్ మిల్లులకు తరలించేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. జిల్లా యంత్రాంగం తరపున అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని, ఏ చిన్న ఇబ్బందికి సైతం తావులేకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని, క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. సిఎమ్ఆర్ గురించి



కలెక్టర్ మాట్లాడుతూ... ఖరీఫ్ 2024.25 కి సంబందించి ప్రభుత్వంకి అప్పగించాలిసిన బియ్యన్ని త్వరగా ఇవ్వాలని మిల్లర్లకు సూచించారు. ఈ సమావేశం లో ఆర్డీఓ గోపిరామ్, డి ఆర్డీ ఓ వసంత, డి ఎమ.సివిల్ సప్లై హతీరామ్, వ్యవసాయ శాఖ అధికారి రామారావు నాయక్, కో ఆపరేటివ్ అధికారి రాజేందర్ రెడ్డి, మార్కెటింగ్ అధికారి నరేందర్ జిల్లా లోని రైస్ మిల్లర్లు, డి. పి. ఎమ్, రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, మార్కుఫెడ్ డి ఎం, ఏ ఈ ఓ, గన్ని గోదాం ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలి

### :- నగరపాలక సంస్థ ఇన్చార్జి కమిషనర్ జె.అరుణ శ్రీ

**గోదావరిఖని మార్చి 22 (ప్రజా అక్షరం ప్రతినిధి):-**


అభివృద్ధి పనులు నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ అన్నారు. శనివారం పురోగతిలో ఉన్న వివిధ అబివృద్ధి పనులను పరిశీలించారు.మల్కాపూర్ శివారులో పశువధ శాల భవన మరమ్మత్తు పనులు త్వరితగతిన పూర్తి చేసి ఉపయోగంలోకి తీసుకురావాలని అన్నారు. అనంతరం 39 వ డివిజన్ ఖాజిపల్లి లో నిర్మాణంలో ఉన్న రోడ్డు పనులను పరిశీలించారు.అనంతరం 29వ డివిజన్ బాపూజీ నగర్ ప్రదాన రహదారి లో కొనసాగుతున్న నీటి సరఫరా పైప్ లైన్ లీకేజీ పనులను పరిశీలించి యుద్ద ప్రాతిపదికన పనులు పూర్తి చేసి నీటి కొరత రాకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశి%శీ%చారు.ఈ సంధర్భంగా నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్,డి ఇ ఇ షాభాజ్,సానిటరీ ఇన్స్పెక్టర్ లు నాగభూషణం,కుమార స్వామి తదితరులు ఉన్నారు.



# నాయి బ్రాహ్మణుల సమస్యలపై తహసిల్దార్ కు వినతి పత్రం అందజేత:

**చిట్యాల, (ప్రజా అక్షరం ప్రతినిధి), మార్చి 22బీ**

చిట్యాల మండల నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శనివారం స్థానిక మండల తాసిల్దార్ కృష్ణ నాయక్ కు నాయి బ్రాహ్మణ నులు తమ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చికిలం మెట్ల అశోక్ మాట్లాడుతూ, ప్రభుత్వం షెడ్యూల్ కులాలకు వర్తింపజేసే అన్ని పథకాలను నాయి బ్రాహ్మణులకు వర్తింపజేసి ఆదుకోవాలని అన్నారు. తరతరాల నుండి కులవృత్తిని నమ్ముకొని జీవిస్తున్న నాయి బ్రాహ్మణుల పొట్టలను కొట్టే విధంగా కార్పొరేట్ క్షవర శాలలకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు ఇవ్వవద్దని డిమాండ్ చేశారు. అర్హులైన నాయి బ్రాహ్మణులకు ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వాలని 50 ఏళ్లకే ఆసరా పెన్షన్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అంశాల శ్రవణ్ కుమార్, పట్టణ అధ్యక్షుడు అమ రోజు వెంకటేశం, అమరోజు శ్రీరాములు, అమరోజు వెంకన్న, వావిలాల కృష్ణయ్య, జంపాల వెంకన్న, చికిలం మెట్ల సత్తయ్య, చికిలం మెట్ల పాపయ్య, చెన్నారపు నరసింహ, అమ రోజు కృష్ణ, మునుగోటి మహేష్, అమ రోజు మధుసూదన్, చికిలం మెట్ల సైదులు, వేముల మచ్చ గిరి, అక్కెనపల్లి సురేష్, అనిల్ గిరి వెంకటయ్య, శేఖర్, మహాలింగం, మల్లేష్, అమ రోజు సురేష్, చికిలంమెట్ల యాదయ్య ,గడ్డం రాములు, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.



# చర్మకార వృత్తిదారులకు గొడుగులు పంపిణీ

**జనగాం మార్చి 22 (ప్రజా అక్షరం జిల్లా ప్రతినిధి):-**

హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ (హైదరాబాద్) వారి అధ్వర్యంలో శనివారం నాడు జనగామ పట్టణంలో వివిధ కోడలిలో చర్మకార వృత్తిదారులకు దాతల సహకారంతో గొడుగులు పంపిణీ చేసినట్లు ట్రస్ట్ అధ్యక్షులు మూడే రవి నాయక్ తెలిపారు ఇ. అమృత ( ఏడిఈ) విద్యుత్ శాఖ వారు సహకారంతో ఎండలో కూర్చొని చెప్పులు కొట్టుకుంటూ జీవనం సాగిస్తున్న వారికి ఎండాకాలంతో పాటు వర్షాకాలం ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని, వాళ్ల కుటుంబ పోషణకై నిత్యం శ్రమిస్తూ ఉంటారు ఒక సామాజిక బాధ్యతగా మేము స్పందించి చర్మకార వృత్తిదారులకు గొడుగులు పంపిణీ చేసాము. ఈ కార్యక్రమంలో ,తెలంగాణ వికలాంగుల వేదిక.అధ్యక్షులు మేకల సమ్మయ్య, బోట్ల సుమతి, సిద్ధులు ,కరుణాకరు, పల్లె మల్లికార్జున్, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు బుచ్చిరెడ్డి, మైనార్టీ నాయకుడు జైనుద్దీన్ లు పాల్గొన్నారు.




# బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ని కలిసిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**రామన్నపేట మార్చి 22**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ రజతోత్సవ కార్యక్రమాల నిర్వహణ, వరంగల్ బహిరంగ సభ తదితర అంశాలపై వారు దిశా నిర్దేశం చేశారు.పార్టీ క్షేత్రస్థాయిలో బలోపేతానికి కృషి చేయాలని సూచించినట్లు వారు తెలిపారు.



# కాంగ్రెస్ కార్యకర్త మృతి

నివాళులర్పించిన బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డిలిచేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకటచారి

కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా

**జనగాం/ బచ్చన్నపేట/ మార్చి22( ప్రజా అక్షరం జిల్లా ప్రతినిధి):-**



బచ్చన్నపేట మండలంలోని బండనాగరం గ్రామానికి చెందిన మాజీ కారోబర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త జి కనకయ్య అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మరణించగా విషయం తెలుసుకున్న బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల నాగుల శ్వేత వెంకతచారిలి మృతుడు కనకయ్య నివాసానికి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కొడవటూర్ దేవస్థాన చైర్మన్ మల్లారెడ్డి యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాకెష్ కృష్ణన్, బచ్చన్నపేట మండల యూత్ అధ్యక్షులు ఎద్దు హరీష్,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నీల రమేష్, నాయకులు ఇజ్జగిరి రాములు,చల్ల సురేందర్ రెడ్డి, అఖిల్ మాల, ఇజ్జగిరి కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# వేసవికాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం

**గోదావరిఖని మార్చి 22 (ప్రజా అక్షరం ప్రతినిధి):-**

ఆర్జీ 1 జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ ఆదేశాల మేరకు సింగరేణి వైద్య ఆరోగ్యశాఖ వారు,అడిషనల్ సీఎంఓ డాక్టర్ ఆర్.కిరణ్ రాజ్ ఏరియా హాస్పిటల్ ఆర్జీ 1 లో "వేసవి కాలంలో తీసుకోవలసిన ఆరోగ్య సంరక్షణ మరియు వడదెబ్బ నివారణ" చర్యల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్జీ -1 ఏరియా మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.పద్మ జీడీకే 1 అండ్ 3 ఇంక్లైన్ గనిలో ఉద్యోగులందరికీ వివరిస్తూ వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు :- వడదెబ్బ లక్షణాలు,వడదెబ్బకు ప్రథమ చికిత్స,వేసవికాలంలో తీసుకోవాల్సిన ఆహార పదార్థాలు. తీసుకోకూడని ఆహార పదార్థాలు,వడదెబ్బ నివారణ చర్యల గురించి క్లుప్తంగా వివరించారు.ఈ కార్యక్రమంలో డి.రమేష్ గని మేనేజర్, కె.శ్రీనివాసు సేఫ్టీ ఆఫీసర్,ఎండీ.ఇక్బాల్ వెల్ఫేర్ ఆఫీసర్, యు.తిరుపతి పిట్ సెక్రటరీ,ఏఐటీయూసీ,మరియు ఎగ్జిక్యూటివ్స్,సూపర్వైజర్స్,అన్ని యూనియన్ల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# నిండా ముంచిన నకిలీ మొక్క జొన్న విత్తనాలు.

**దౌల్తాబాద్ మార్చి 22(ప్రజా అక్షరం )**

మొక్కజొన్న పంట నెలలు గడుస్తున్నా సరిగ్గా పెరగక పోవడంతో సాగు చేసిన రైతు లబోదిబోమంటున్నాడు. దౌల్తాబాద్ మండల కేంద్రంలోని జ్యోతి ఫర్టీలైజర్ యజమాని రోహిణీ సీడ్స్ కంపెనీకి చెందిన నాసిరకం విత్తనాలను అంటగట్టడం వల్ల ఇలాంటి పరిస్థితి ఏర్పడిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దౌల్తాబాద్ మండలం శేరిపల్లి గ్రామానికి చెందిన జోడు హరిబాబు రోహిణీ కంపెనీకి చెందిన పైల్వాన్ రకం మొక్కజొన్నను డిసెంబర్ 13న సాగు చేశాడు. ఏడు బ్యాగులను ఎకరా 20 గుంటలలో సాగు చేశాడు. పంట ఎపుగా పెరిగి కంకులు రావాల్సిన సమయంలో మొక్కలు ఎండిపోవడం మొదలైంది. నెలలు గడుస్తున్నా పంట ఎదగకపోవడంతో రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. పలుమార్లు విత్తన కంపెనీ డీలర్లను సంప్రదించినా పట్టించుకోవడం లేదని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. వేల రూపాయలు పెట్టుబడి పెట్టినా పంట చేతికి రాని పరిస్థితి నెలకొంది. వుము వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించగా పంటను పరిశీలించి ఉన్నత అధికారులకు సమాచారం అందిస్తామన్నారు.కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకుని నష్ట పరిహారం ఇప్పించాలని రైతు డిమాండ్ చేస్తున్నాడు.



# చిట్యాల మండలంలో బర్డ్ ఫ్లూ :

**చిట్యాల మార్చి 22 (ప్రజా అక్షరం ప్రతినిది):**



చిట్యాల మండలంలోని గుండ్రంపల్లి గ్రామ శివారులోని కోళ్ల ఫారాలలో బర్డ్ ఫ్లూ కలకలం రేపుతుంది. సుమారు రెండు లక్షల కోళ్లను చంపి భూస్థాపితం చేసే ప్రక్రియను గత మూడు రోజులుగా నిర్వహిస్తున్నట్లు జిల్లా పశుసంవర్ధక శాఖ ఏడి రమేష్ తెలిపారు. రోజువారి పరీక్షల్లో భాగంగా వారం రోజుల నుండి గుండ్రంపల్లి శివారులోని కోళ్ల ఫారాలలో కోళ్లు మృతి చెందుతున్న విషయం తమ దృష్టికి రావడంతో అనుమానంతో శాంపిల్స్ హైదరాబాద్కు పంపించగా అక్కడ బర్డ్ ఫ్లూ పాజిటివ్ వచ్చిందని ఆయన తెలిపారు. దాంతో శనివారం ఉదయం గుండ్రంపల్లి గ్రామ శివారులోని కోళ్ల ఫారంలో వెటర్నరీ అధికారులు మరియు వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా సుమారు రెండు లక్షల కోళ్లను చంపి నాలుగడుగులలోతు గుంత తీసి జెసిపి సహాయంతో కోళ్లను పూడ్చే ప్రక్రియను చేపట్టారు. బర్డు ఫ్లూ ఉన్న కోళ్ల ఫారానికి 10 కిలోమీటర్ల పరిధి వరకు రెడ్ జోన్ గా పరిగణిస్తున్నామన్నారు. అట్టి ప్రాంతాన్ని ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేస్తూ బర్డ్ ఫ్లూ నియంత్రించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ప్రజలు ఎలాంటి భయం లేదని, దినికి ప్రజలు సహకరించాలని కోరారు..

# ఉద్యమకారుల చైతన్య యాత్రను విజయవంతం చేయండి- జోగు అంజన్న

**రామన్నపేట మార్చి 22**



నేడు తెలంగాణ ఉద్యమకారుల పోరం రాష్ట్ర కమిటీ చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ నాయకత్వంలో మౌలాలిలోని రాష్ట్ర కార్యాలయం నుండి నిర్వహించే ఉద్యమకారుల చైతన్య యాత్రను విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల పోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు, యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జి జోగు అంజన్న పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో పత్రికా ప్రకటన విడుదల చేసి అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యమకారుల గుర్తింపుకు కమిటీ వేయాలని, ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు పోరాటం చేయాలని ఆయన అన్నారు. ఇప్పటివరకు ప్రభుత్వానికి అనేక రూపాలలో ఉద్యమకారుల ఆకాంక్షలైన వివిధ అంశాలపై విన్నవించడం జరిగిందని ఆయన అన్నారు. రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి ముఖ్యమంత్రి కి ఉత్తరాలు రాయడం జరిగిందని, అసెంబ్లీ సమావేశాలలో ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క మరియు కునంనేని సాంబశివరావు ఉద్యమకారుల ప్రస్తావన తీసుకరావడంపై హర్షం వ్యక్తం చేస్తూ, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమకారుల హక్కుల సాధన కోసం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నిరంతరం శ్రమిస్తుందని, ఉద్యమకారుల హక్కులను సాధించే వరకు తన అలుపెరుగని పోరాటం సాగిస్తుందని ఆయన అన్నారు.

# నేడు రామన్నపేటకు సిపిఐ(ఎం) పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ రాక...

ప్రజా సమస్యల పరిష్కారంకై సిపిఎం ప్రజా చైతన్య పాదయత్ర

**రామన్నపేట మార్చి 22**




రామన్నపేట మండల సమగ్ర అభివృద్ధి కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ(ఎం) పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా చైతన్య పాదయాత్రను ప్రారంభించడానికి ఈనెల 23న మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామానికి సిపిఐ(ఎం) పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ రానున్నారని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం తెలిపారు. శనివారం మండల కేంద్రంలో వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 23న ప్రారంభమవుతున్న ప్రజా చైతన్య పాదయాత్ర మండలంలోని 24 గ్రామాలలో ఆరు రోజులపాటు గ్రామ గ్రామం తిరుగుతూ 132 కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించి, ఆ పాదయాత్రలో ప్రజా సమస్యలను తెలుసుకొని, వాటిని అధ్యయనం చేసి ఈనెల 28న తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, తహసిల్దార్ కు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేస్తామని వారు తెలిపారు. ఈ ముగింపు కార్యక్రమానికి సిపిఐ(ఎం) పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చేరుపల్లి సీతారాములు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మహమ్మద్ జహంగీర్, ఇతర నాయకులు హాజరుకానున్నారని వారు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు పాదయాత్రకు స్వాగతం పలికి పాదయాత్ర బృందం సభ్యులకు తమ సమస్యలను వివరించాలని వారు సూచించారు.

# అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం..

**రామన్నపేట మార్చి 22**




..ఏఐవైఎఫ్ జిల్లా మాజీ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్, బీఆర్ఎస్ కొమ్మాయిగూడెం గ్రామ అధ్యక్షులు బుర్రశ్రీశైలం యాదవ్ .....ఓయు క్యాంపస్ లో ఉద్యమాలు, ధర్నాలు, మీటింగులు పెట్టరాదని గవర్నమెంట్ అనౌన్స్ చేసినందుకుగాను ఏఐవైఎఫ్ రాష్ట్ర కమిటీ వ్యతిరేఖించినందుకుగాను ఏఐవైఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్ ను అరెస్టు చేసారని, ముట్టడికి గానీ , ధర్నాకు గానీ ఎలాంటి పిలుపు ఇవ్వకున్నా పోలీసులు అక్రమంగా అరెస్టు చేసారని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎర్ర రమేష్ గౌడ్ అన్నారు,...బీఆర్ఎస్ కొమ్మాయిగూడెం గ్రామశాఖ అధ్యక్షులు బుర్ర శ్రీశైలం యాదవ్,గుజ్జుల సంజీవరెడ్డి, నల్ల మహేష్ లను కూడా అక్రమంగా అరెస్ట్ చేసారని, విద్యార్థులకు బడ్జెట్ లో తగినన్ని నిధులు కేటాయించలేదని, విద్యార్థుల కు ఇప్పుడు కేటాయించిన బడ్జెట్ ఇంతకుముందు పెండింగ్ రీఅంబర్స్మెంట్కు, ఫీజులకే సరిపోవని ఈ విద్యా సంవత్సరం బడ్జెట్ లేకుండా స్కూల్స్ ఎలా నడిపిస్తారని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్వి అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన సందర్భంలో ముందస్తు గానే బీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తున్నామని బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బుర్ర శ్రీశైలం యాదవ్ అన్నారు..

# సరైన వసతులు లేక కొట్టుమిట్టాడుతున్న కాలనీలు

ఉన్నా లేనట్లు-రామన్నపేట గ్రామపంచాయతీ కార్యదర్శి

**రామన్నపేట మార్చి 22**



యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలోని ఎంప్లాయిస్ కాలనీ రైల్వే స్టేషన్ రోడ్ నందు అశోక్ అడ్వకేట్ ఇంటి నుంచి శ్యామల శంకర ఇంటి వరకు ఎటువంటి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ లేక దుర్గంధంతో ప్రవహిస్తున్న డ్రైనేజీ నీళ్లు రోడ్డుపై ఇండ్ల మధ్యలో నుంచి వెళ్తున్న మరియు అదే నీళ్లలో పందులు,కుక్కలు దొర్లుతున్న ఏ ఒక్కరోజైనా గ్రామ కార్యదర్శి సందర్శించలేదని కాలనీవాసులు తెలియజేశారు.కాలనీ వాసులకు సరైన రోడ్ సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గతంలో కొన్ని పత్రికలలో ప్రచూరినించిన ఈ గ్రామ కార్యదర్శి తీరు మారని వైనం.ఇప్పటికైనా సందర్శించి రవాణా కోసం సిసి రోడ్డు,మురికి నీరు వ్యవస్థ కోసం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వేయాలని తెలిపారు.తక్షణమే ఉన్నతాధికారుల స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకొని సరైన వసతులు కల్పించాలని కాలనీవాసులు కోరుకుంటున్నారు.

# ఆర్. కె నగర్ లో కార్పొరేటర్ శ్రవణ్ పర్యటన -మంచి నీటి ఫిర్యాదుల పై ఆరా

**మల్కాజిగిరి మార్చి 22 ప్రజా అక్షరం న్యూస్**

మల్కాజ్గిరి డివిజన్ ఆర్ నగర్ లో మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ ఉదయం పర్యటించారు. ఇటీవల పలువురు స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంచి నీటి లో ప్రెషర్ సమస్యల పై పలువురు స్థానికుల ఇళ్లలో పరిశీలించారు. వెంటనే సమస్య ఉన్న చోట్ల వారం లోగా పరిష్కరించాలని, పూడిక తీసిన చోట్ల ఎత్తివేయాలని, వాటర్ వర్క్స్ మేనేజర్ నవీన్, లైన్ మాన్ నరేష్ లను ఆదేశించారు. వంగి ప్రమాదకరంగా ఉన్న కరెంటు పోల్స్ పై చెర్యలు తీసుకోవాలని కరెంట్ ఏ. ఈ శ్రీనివాస్ ను కోరారు.ఈ కార్యక్రమం లో వల్లి, శివానంద్, మూర్తి, భాను, శాస్త్రీ తదితరులు పాల్గొన్నారు.



# సొంత నిధులతో పవర్ బోరు వాల్స్ మరమ్మతులు చేయించిన కార్పొరేటర్ మేకల సునీత యాదవ్

**మల్కాజిగిరి మార్చి 22 ప్రజా అక్షరం న్యూస్**


మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు గౌతమ్ నగర్ డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తున్నానని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ పేర్కొన్నారు. శనివారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూ నగర్ లో ఆమె పర్యటించారు ఈ సందర్భంగా పాడైపోయిన పవర్ బోల్ బాల్స్ ను తన సొంత నిధులతో ఆమె మరమతులు చేయించి బోర్ వాటర్ అందరికి ఎలా చర్యలు తీసుకున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్ పార్టీ నేతలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

**మల్కాజ్గిరి మార్చి 22 ప్రజా అక్షరం న్యూస్**

నేరేడ్మెట్ డివిజన్ పరిధిలోని జె జె నగర్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ధర్మేష్ యాదవ్ నివాసంలో వారి కుమారుడు కోడలు నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. వివాహ సమయంలో అందుబాటులో లేక హాజరు కాలేకపోవడం జరిగింది ఈరోజు మైనంపల్లి హనుమంతరావు వారి నివాసానికి నూతన దంపతులను ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో బి కే శ్రీనివాస్ ఎస్ ఆర్ ప్రసాద్ బాబు సత్యనారాయణ రాందాస్ సంతోష్ ముదిరాజ్ వినోద్ యాదవ్ బాలరాజు యాదవ్ రఘు యాదవ్ సంపత్ గౌడ్ ఆశ పిట్టల నాగరాజు తోపాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# నేడు తాజ్పూర్ లో డా.ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు,నిత్యావసర సరుకుల పంపిణీ

**భువనగిరి రూరల్ మార్చి 22(ప్రజా అక్షరం జిల్లా ప్రతినిధి):**



పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్షలు పాటిస్తున్న ముస్లిం కుటుంబాలకు ఆర్ ఎస్ కె ఫౌండేషన్ అధినేత,సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామంలో ఉన్న మజీద్ ఏ అబ్దుల్లా వద్ద నిత్యవసర సరుకులు పంపిణీ ఉదయం 10 గం ఉంటుందని మరియు ఇఫ్తార్ విందు సాయంత్రం 6.30 ఉంటుందని తెలిపారు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా పవిత్ర రంజాన్ మాసంలో నిరుపేద ముస్లిం కుటుంబాలకు తమ వంతు సహాయంగా అందించాలనే లక్ష్యంతో స్వచ్ఛందంగా సుమారు 110 కుటుంబాలకు వెయ్యి రూపాయల విలువల గల నిత్యవసరాలు సరుకులు అందజేస్తున్నట్లు మరియు ఇఫ్తార్ విందులో పెద్ద ఎత్తున ముస్లిం సహోదరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

Printed, Published and owned by bhupathi; Srinivas , H.NO-1-111,village burugupally, Mandel Rajapet,District Yadhagiri Bhuvanagiri, Telangana-508105 Editor; BhupathiSrinivas, RNA Tel Tel 20684